www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 30 ఆదివారం, జూన్ 14, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

**గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి**



**మంచిర్యాల,జూన్13**

కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా

# రెయిన్ అలర్ట్

**హైదరాబాద్‌లో భారీ వర్షం -పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం**

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం**

**హైదరాబాద్,జూన్13**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **మిగతాది 2లో...**





# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం**

**సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం**

**తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి**

**ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు**



**హైదరాబాద్,జూన్13**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా**మిగతాది 2లో...**

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

**విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,జూన్13**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో **మిగతాది 2లో...**

## స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**

**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**



2లో.

## అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

**ఐదురుగు వైమానికి సిబ్బంది మృతి?**

**గౌహతి,జూన్13**

అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో **మిగతాది 2లో...**



## కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్



**జూన్ 30న బాధ్యతల స్వీకరణ**

**ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్**

**సైన్యం ఆధునికీకరణలో కీలక పాత్ర**

**న్యూఢిల్లీ,జూన్13**

భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.**మిగతాది 2లో...**

## వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

**కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క**

**పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి**



**హైదరాబాద్,జూన్13**

కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో**మిగతాది 2లో...**



## బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

**ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ**

**హైదరాబాద్,జూన్13**

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో **మిగతాది 2లో...**

## రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

**పేదల చెంతకు వైద్యారోగ్య సేవలు**

**ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

**విజయవాడ,జూన్ 13**

అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని **మిగతాది 2లో...**



# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

**(మొదటి పేజి తరువాయి)**

ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హమీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హమీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

**(మొదటి పేజి తరువాయి)**

మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు. రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందిరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సమర్ధనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.,÷లిడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్, క్యూరేటివ్ స్థాయి నుంచి ప్రిడెక్టీవ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు.

---------------

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**
**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్,జూన్13**

ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రెయిన్ అలర్ట్



**(మొదటి పేజి తరువాయి)**

ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు ఎంపి హాజరు

**బిఆర్‌ఎస్ నీచంగా వ్యవహరించిందన్న అనిల్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్,జూన్13**



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. ఇందులో భాగంగా శనివారం కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రత్యేక విచారణ బృందం సిట్ సుదీర్ఘంగా విచారించింది. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో దాదాపు అరగంట పాటు ఈ విచారణ కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన పోలీసులు, ఇందుకు సంబంధించిన కొన్ని సాంకేతిక ఆధారాలను ఆయన ముందు ఉంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఏ ఏ రోజుల్లో, ఏ సమయాల్లో ఫోన్ కాల్స్ ట్యాప్ చేశారనే వివరాలను అధికారులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఇదే కేసులో అనిల్ కుమార్ యాదవ్ తండ్రి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ నిర్ధారించింది. అయితే, ఆయన వయోభారం, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేరుగా వారి ఇంటికే వెళ్లి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. సిట్ విచారణ అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీఆర్‌ఎస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'గత ప్రభుత్వ హయాంలో బీఆర్‌ఎస్ పార్టీ అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడింది. నా ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు గుర్తించి నన్ను విచారణకు పిలిచారు. ఏ రోజు, ఏ టైమ్‌కు ట్యాపింగ్ జరిగిందో కొన్ని కీలక ఆధారాలను నా ముందు ఉంచి వివరాలు అడిగారు. అప్పట్లో మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము పార్టీ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసేవాళ్లం. అయితే, మేము ఏదైనా కార్యక్రమం తలపెట్టి ఇంటోంచి గడప దాటకముందే మా ఇంటి ముందు పోలీసులు వాలిపోయేవారు. మాకు అప్పట్లో అస్సలు అర్థం కాలేదు.. మేము ఎ÷–లాన్ చేసుకున్న విషయాలు పోలీసులకు ఎలా తెలుస్తున్నాయా అని ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పుడు సిట్ ఆధారాలు చూపిస్తుంటే అసలు విషయం అర్థమైంది'. అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. తనతో పాటు తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అనిల్ కుమార్ మండిపడ్డారు. ఆయన స్టేట్‌మెంట్ తీసుకోవడానికి అధికారులు ఇంటికి వస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎంతటివారైనా సరే చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

**(మొదటి పేజి తరువాయి)**

ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు.సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

**(మొదటి పేజి తరువాయి)**

బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

**(మొదటి పేజి తరువాయి)**

ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

**(మొదటి పేజి తరువాయి)**

చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్–32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

**(మొదటి పేజి తరువాయి)**

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

**(మొదటి పేజి తరువాయి)**

పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రాజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణిలో బొగ్గు మాయంపై విచారణ

**సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ**

**హైదరాబాద్,జూన్13** సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నుంచి దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హర్షవర్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**- బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి- జగదీష్**












(తాడ్వాయి )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13( పీపుల్స్ న్యూస్) మేడారం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కుర్సం అశోక్ కామారుడైన కుర్సం హర్షవర్ధన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి-జగదీష్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో హర్షవర్ధన్ కోల్పోవడం ఎంతో విషాదకరమని పేర్కొంటూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున వ్యక్తిగతంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ కాక లింగయ్య, సీనియర్ నాయకులు సిద్దబోయిన శివరాజ్, గండికోట కోటయ్య, మొక్క భాస్కర్, పత్తి గోపాల్ రెడ్డి, కాయం ఎల్లయ్య, భూక్య శ్రీను, సతీష్ చారీ, తాడ్వాయి మండల మాజీ యూత్ అధ్యక్షులు కోట సురేష్, కోయిలకుంట్ల ప్రసాద్ చారీ, కొమరం సిద్దు, నల్లమొక్క లక్ష్మిసమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం - జూన్ 17 న మెగా జాబ్ మేళా

- ఉద్యోగం మీ లక్ష్యమైతే -- అవకాశం మీ ముందే
- 70కి పైగా కంపెనీలు... వేలాది ఉద్యోగ అవకాశాలు
- "అవకాశాన్ని అందిపుచ్చుకోండి... విజయవంతమైన జీవితానికి నాంది పలకండి."
- జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్




ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13(పీపుల్స్ న్యూస్) గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారి కుటుంబాల భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ములుగు జిల్లా పరిపాలన యంత్రాంగం కలిసికట్టుగా "మెగా జాబ్ మేళా -- 2026" జూన్ 17 న ఇంచెర్ల గ్రామం నందు గల ఎం ఆర్ గార్డెన్/ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబోతుంది .ఈ మెగా జాబ్ మేళాకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల గౌరవ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమం 2026 జూన్ 17వ తేదీ, బుధవారం ఉదయం 9 గంటల నుండి ములుగు పట్టణంలోని ఎం.ఆర్. గార్డెన్స్, ఇంచర్లలో నిర్వహించబడుతుంది.ఈ జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాంయి. ఇంజినీరింగ్, టెక్నికల్, ఫార్మసీ, స్కిల్డ్ వర్క్, సర్వీస్ మరియు ఇతర పలు రంగాలకు సంబంధించిన ఉద్యోగాల కోసం నియామకాలు చేపట్టనున్నారు. ఇట్టి ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ సిటీ లోనే కాకుండా ప్రాంతీయ జిల్లాలలో సైతం అవకాశాన్ని బట్టి కంపెనీలు ఎంపిక చేయడం జరుగుతుంది. ఉద్యోగ అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణులై , ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, ఐ టి ఐ డిప్లొమా, డిగ్రీ మరియు సమాన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిపాలన కోరుతోంది.
అభ్యర్థులు తమతో పాటు:నూతన (ప్రస్తుత )బయోడేటా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలువిద్యార్హతల ధ్రువపత్రాలఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలుతప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.గ్రామీణ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు, మంచి ఉద్యోగాన్ని సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు ఇది ఒక అరుదైన అవకాశం అని అధికారులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం: డీఎస్పీ ములుగు: 8712670103 సీఐ ములుగు: 8712670111 సంప్రదించగలరు.ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ కోసం ఌ= కోడ్ ను ఉపయోగించుకోగలరు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా పరిపాలన విజ్ఞప్తి చేయడమైనది.

# పేదల కంటి వెలుగుకు జంపన్న అండ

**■ జిల్లాలు దాటుతున్న జంపన్న సేవల ఖ్యాతి.**

**■ జూన్ 18,న ములుగులో 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం**




ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్) పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జంపన్న తెలిపారు. ఈ నెల 18వ తేదీ గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం నిర్వహించబడనుంది.పదవి లేకున్నా ప్రజాసేవలో ముందడుగు వేసి ఎటువంటి పదవి లేకపోయినా పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో జంపన్న జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందని నిరుపేదలకు అండగా నిలుస్తూ వివిధ ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన "కంటికి వెలుగు" కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని జంపన్న ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, నిరుపేదలకు పరీక్షలు చేయించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు.అసత్య ప్రచారాలను పట్టించుకోకుండా జంపన్నప్రజా సేవలో భాగంగా ఆరోగ్య శిబిరాలు, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది గిట్టని వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని జంపన్న అనుచరులు పేర్కొం టున్నారు. అయితే అలాంటి ప్రచారాలను ఏమాత్రం పట్టించు కోకుండా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ములుగు జిల్లాలోనే కాకుండా పక్క జిల్లాలకు కూడా జంపన్న ప్రజలకు చేస్తున్న సేవలు విస్తరించాయి. జంపన్న సహకారంతో కంటి చికిత్సలు, ఆపరేషన్లు చేయించుకున్న అనేక మంది తమ అనుభవాలను బంధువులు, స్నేహితుల తో పంచుకోవడంతో ఆయన సేవల గురించి పక్క జిల్లాల్లోనూ చర్చ జరుగుతోంది. తమ ప్రాంతాల్లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు కోరుతున్నట్లు తెలుస్తోంది.జూన్ 18న నిర్వహించే 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరానికి కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, వృద్ధులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని భూక్య జంపన్న విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం



ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్) ములుగు జిల్లాలో కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు జూన్ 18న ములుగులో 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జంపన్న కార్యాలయంలో శిబిరం కొనసాగుతుంది కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శాస్త్ర చికిత్సల సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# రాజీమార్గమే రాజా మార్గం







ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్) తేదీ 10-06-2026నుండి 20-06-2026 వరకు ములుగు జిల్లా కోర్ట్ నందు జాతీయ లోక్ ఆధాలాత్ నిర్వహించబడును, ఇందులో భాగంగా ములుగు ఎస్సై బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాక్షిదారులు రాజీ మార్గం ద్వారా వారి యొక్క కోర్ట్ కేసులు పరిష్కరించుకోవడం ఉత్తమ మైన రాజా మార్గమని, దీని ద్వారా సమయం వృధా కాకుండా సత్వర న్యాయం కాక్షిదారులకు ఇరువైపులా జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది కావున ములుగు పోలీస్ స్టేషన్ పరుధిలోని రాజీ పడదాగు కక్షిదారులు నేరుగా పోలీస్ స్టేషన్ నందు సంప్రదించవచ్చు లేదా క్రింది నెంబర్స్ కి కాల్ చేయవచ్చు 1) 8712670081 2) 8712670082

# ఈనెల 17వ తారీకు ఇంచెర్ల ఎమ్మార్ గార్డెన్లో మెగా జాబ్ మేళా



ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 13 ( పీపుల్స్ న్యూస్) ఈనెల 17వ తారీకు బుధవారం రోజున ఇంచర్ల గ్రామపంచాయతీలో ఎమ్మార్ గార్డెన్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమం ఎస్పీ అధ్యక్షతన నిర్వహించబడుతుంది ఇట్టి కార్యక్రమానికి మంత్రి చీఫ్ గెస్ట్ గా రావడం జరుగుతుంది. మన మం డలంలో ఉన్నటువంటి యువకులు పదవ తరగతి నుండి ఆపైన చదువులు కలిగినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా మన గ్రూపులో షేర్ చేసినటువంటి గూగుల్ ఫామ్ను ఫిల్ అప్ చేసి వారి యొక్క పేరును నమోదు చేసుకోవాల్సిందిగా అదేవిధంగా వాళ్ళ విద్యార్హ తలకు సంబ ంధించినటువంటి సంబంధిత సర్టిఫికెట్లు తీసు కొని 17వ తారీకు బుధవారం రోజున ఉదయం 9 గంటలకి ఎంఆర్ ఫంక్షన్ ల వద్ద హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము ఇట్టి విష యాన్ని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి యువకులకు చేరవేసే విధంగా చర్య తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి

ఆదివారం, జూన్ 14, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు

- జూన్ 19 న అవార్డ్ ను అందుకోనున్న డీజీపీ




**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 13 (పీపుల్స్ న్యూస్) :** పాస్‌పోర్ట్ దరఖాస్తుల పరిశీలన, పోలీసు ధృవీకరణ ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు తెలంగాణ పోలీస్ శాఖకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణలో విశిష్ట సేవలు అందించిన రాష్ట్ర పోలీసు సంస్థగా తెలంగాణ పోలీస్ శాఖను ఎంపిక చేస్తూ ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు అవార్డును ప్రకటించింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ , చీఫ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ బి.ఎస్. ముబారక్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ కు అధికారిక లేఖ పంపారు. ప్రతి సంవత్సరం జూన్ నెలలో నిర్వహించే పాస్ పోర్ట్ సేవ సందర్భంగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఈ ఏడాది పాస్‌పోర్ట్ సేవా దివస్ , పాస్‌పోర్ట్ అధికారుల సదస్సు జూన్ 18, 19 తేదీల్లో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ భవన్‌లో నిర్వహించనున్నారు. న్యూ ఢిల్లీ లో జూన్ 19న జరిగే కార్యక్రమంలో కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా డిజిపి సి వి ఆనంద్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోనున్నారు. పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీసు ధృవీకరణ అత్యంత కీలకమైన అంశమని, ఈ విభాగంలో తెలంగాణ పోలీసులు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం వల్లే ఈ గుర్తింపు దక్కిందని డిజిపి పేర్కొన్నారు. పాస్‌పోర్ట్ సేవా దివస్‌లో భాగంగా నిర్వహించే హై-లెవల్ సెగ్మెంట్ కార్యక్రమానికి డీజీపీ సి.వి. ఆనంద్‌ను విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఆయన హాజరు కార్యక్రమ విజయానికి దోహదపడుతుందని పేర్కొంది. రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన సాంకేతిక ఆధారిత పోలీసు ధృవీకరణ విధానం, వేగవంతమైన సేవలందింపు, ప్రజా కేంద్రిత దృక్పథం వల్లే ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని డిజిపి తెలిపారు. ఈ అవార్డు తెలంగాణ పోలీసుల సేవా నిబద్ధతకు, వృత్తిపరమైన నైపుణ్యానికి మరో నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పురస్కారం ద్వారా దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠ మరింత పెరిగిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# చల్లగరిగలో కార్డెన్ సెర్చ్

- ముగ్గురిపై కేసు నమోదు
- గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం..నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్ల స్వాధీనం
- సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా

**చిట్యాల ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ ఆదేశాల మేరకు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ నేతృత్వంలో చిట్యాల పోలీసులు శనివారం ఉదయం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ తనిఖీల్లో 15 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో ప్రతి వీధిని ముమ్మురంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా శోధించిన పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కీలక చర్యలను చేపట్టారు. ఈ తనిఖీలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా గుడుంబా, నిషేధిత పదార్థాలు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. వారిలో గుడుంబాను విక్రయిస్తూ పట్టుబడిన వ్యక్తులు కేతిరి సదయ్య, శ్రీపతి బిక్షపతి మరియు ప్రభుత్వంచే నిషేధించబడిన అంబర్, గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్న బాబా హీరా సింగ్ లపై కేసులు నమోదయ్యాయన్నారు. అలాగే గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లీటర్ల అక్రమంగా తయారు చేసిన గుడుంబాతో పాటు, 300 లీటర్ల గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లం పానకాన్ని పోలీసులు గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిందితుడు బాబర్ హీరా సింగ్ వద్ద నుండి ప్రభుత్వంచే నిషేధించబడిన సుమారు రూ. 4,398 వేల విలువ గల అంబర్, గుట్కా నిల్వలను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి, వాటిని తనిఖీ చేసి వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ పోచంపల్లి సతీష్ సతీష్ మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిన బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా cybercrime.gov.in వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గుడుంబా వంటి వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే గంజాయి, గుడుంబా వంటి వ్యసనాలకు గ్రామంలోని యువత, గ్రామస్తులు దూరంగా ఉండాలని, మైనర్ పిల్లలకు బైక్ లు ఇచ్చి ప్రమాదాల బారిన పడెయద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్





ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 రాజన్, ఎస్ఐ-3 ఈశ్వరయ్య మరియు 15 మంది పోలీస్ సిబ్బంది అత్యంత చురుగ్గా పాల్గొన్నారు.

# ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్న డ్రగ్స్



**హైదరాబాద్** ఒకప్పుడు మత్తు పదార్థాలు దొరకాలంటే ఎవరికీ తెలియకుండా రహస్య ప్రదేశాల్లో చీకటి వ్యాపారం సాగేది. కొనేవాడు, అమ్మేవాడు నేరుగా కలుసుకుంటేనే ఆ నెట్‌వర్క్ నడిచేది. కానీ ఇప్పుడు సీన్ మారింది. టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు పేరు లేదు. అడ్రస్ లేదు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు? హైదరాబాద్ నగరంలో బైకులు, కార్లు కాదు ఏకంగా అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా దందా? : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్తగా అప్డేట్ అయ్యారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్ వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నెంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నెంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కస్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును గుట్టుచప్పుడు కాకుండా తెచ్చేసుకుంటున్నారు. కొరియర్ సంస్థల ద్వారా : ఇక హైదరాబాద్? నగరంలో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్?లాగా ఇంటికే సరఫరా చేస్తున్నారు. నగరంలో ఒక ద్రేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. "డ్రగ్స్ సరఫరా చేయడానికి సొంత బైకులు, కార్లను వాడితే దొరికిపోతామని, ప్రస్తుతం ఏకంగా ఓలా, ఉబెర్, రాపిడో వంటి అగ్రిగేటర్ సర్వీసులను, యాప్ బేస్డ్ డెలివరీ బాయ్స్‌ను ఉపయోగిస్తున్నారు. డెలివరీ బాయ్స్‌ను తప్పుపట్టలేము" – వివేకానందరెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ డీసీనకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి : ఈ కొకైన్, హెరాయిన్ వంటి ఖరీదైన మత్తుమందుల సరఫరాలో ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర అని ఈగల్ నివేదిక వెల్లడించింది. ఒకే వ్యక్తి వేర్వేరు దేశాల నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి వస్తున్నారని తెలింది. ఒకవేళ దొరికిపోతే ఒక దేశం పాస్‌పోర్టును బయటపెట్టి బెయిల్ రాగానే మరో దేశం పాస్‌పోర్టుతో పారిపోతున్నారని అధికారులు నిర్ధారించారు. నైజీరియా నుంచి స్టూడెంట్ వీసా మీద వచ్చే వారు ఇక్కడున్న తమ దేశస్థులతో కలిసి ఈ వ్యాపారం చేస్తున్నారు. మెడికల్ ట్రీట్‌మెంట్, బిజినెస్ వీసాల మీద వచ్చేవారు ఇక్కడికి రాగానే పాస్‌పోర్టులు చింపేస్తుండటంతో వారిని పట్టుకోవడం, డిపోర్ట్ చేయడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. పక్కా స్కెచ్‌తో హవాలా దందా : మత్తుమందుల విక్రయంతో ఆర్జించిన కోట్లాది రూపాయల మొత్తాన్ని హవాలా మార్గంలో తమ దేశాలకు చేరవేస్తున్నారు. నైజీరియా నుంచి దుస్తుల కొనుగోళ్ల కోసం వచ్చే వ్యాపారులకు డ్రగ్స్ విక్రేతలు ఇక్కడి డబ్బును ఇవ్వడం, వారు ఆ డబ్బుతో దుస్తులు కొని నైజీరియాకు ఎగుమతి చేయడం, తిరిగి అక్కడ ఆ సరుకు అమ్మిన సొమ్మును డ్రగ్ కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియాకు చెక్ పెట్టాలంటే పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నిపుణులు చెబుతున్నారు. సరికొత్త అస్త్రాలు సిద్ధం : ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోంది.

# అర్చకుల ప్రయోజనాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గ్రీన్ సిగ్నల్

- హర్షం వ్యక్తం చేసిన అర్చకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ
- మంత్రి కొండా సురేఖకు రుణపడి ఉంటాం
- దేవాలయాలలో పనిచేసే అర్చకులు, అధికారులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 13 (పీపుల్స్ న్యూస్)** అర్చకుల కడుపు నిండితేనే దేవుని యొక్క పూజలు, నివేదనలు అన్ని సక్రమంగా జరుగుతాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో భాగంగా దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అర్చకులు ఇతర సిబ్బందికి దక్కాల్సిన ప్రయోజనాలు, హక్కులు సంపూర్ణంగా దక్కుతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వాహణ అధికారులుగా పదోన్నతి పొందిన 26 మంది ఈవోలకు ప్రమోషన్ ఉత్తర్వులను మంత్రి సురేఖ అందజేశారు. అలాగే రాష్ట్రంలోని అర్చకులు, ఇతర ఉద్యోగులకు సంబంధించిన 'అర్చక ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ద్వారా రిటైర్మెంట్ గ్రాట్యుటీ, ఉపనయనం గ్రాంట్, ఇంటి నిర్మాణ పథకం, విద్యా పథకం, తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాల పెంపు వివరాలను వారి హర్షధ్వానాల మధ్య మంత్రి సురేఖ వెల్లడించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. ఈవోల ప్రమోషన్లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. నిబంధనల ప్రకారం వారికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కి తీరాలన్న లక్ష్యంతో ఈవోల పదోన్నతుల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఏడు జోన్ల పరిధిలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారులుగా ప్రమోషన్లు పొందిన 26 మంది ఈవోలకు ప్రమోషన్ ఉత్తర్వులను తన స్వహస్తాలతో అందించి మంత్రి కొండా సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు, అర్చకులు సంతృప్తిగా ఉంటేనే వారు నిబద్ధతతో పని చేస్తారని ప్రజా ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. దేవాలయాల నిర్వహణను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈవోల కోరిక మేరకు దేవాలయాల నిర్వహణ కోసం అదనపు సిబ్బందిని నియమిస్తామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ దిశగా కార్యాచరణను ప్రారంభించాలని కమిషనర్ వి హనుమంతరావుకు సూచించారు. అర్చకులు ఇతర సిబ్బందికి



'అర్చక ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి' ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెంచినప్పటికీ, ఆ ప్రయోజనాలు వారి అవసరం తీర్చడం లేదనే ఆలోచనతో మరో మారు పెంచినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పెంచిన మొత్తాలను ఏప్రిల్ 1, 2026 నుంచే అమల్లోకి తెచ్చామని మంత్రి స్పష్టం చేశారు. అర్చకులు సంతోషంగా, సంతృప్తిగా ఉంటేనే వారు చూపే ఆదరణతో భక్తులకు మంచి జరుగుతుందని, పూజలు పలిస్తాయని మంత్రి అన్నారు. పథకాల ప్రయోజనాల అమలుకు త్వరలో వెబ్సైట్ తో పాటు యాప్ ను అందుబాటులోకి తేవాలని, దీని ద్వారా వారి ప్రయోజనాలు సులభంగా అందుతాయని మంత్రి కొండా సురేఖ కమిషనర్ హనుమంతరావుకు ఆదేశాలిచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు ప్రత్యక్షంగా అర్చకుల బ్యాంకు ఖాతాల్లో పడేలా డిజిటల్ వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. ఈ వర్షాకాలం సీజన్ లో దేవాలయాలు పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచేలా చెట్లు నాటే కార్యక్రమాన్ని విరివిరిగా చేపట్టాలని మంత్రి సురేఖ కమిషనర్ కు సూచించారు. ఈవోల ఆధ్వర్యంలో సిబ్బంది అంతా కలిసి ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించాలని ఆదేశించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉండి, గ్రేడ్-1 ఈవోలుగా పదోన్నతి పొందడంతో వారి హర్షాతిరేకాలకు సెక్రటేరియట్ లోని మంత్రి సురేఖ కార్యాలయం వేదికగా నిలిచింది. ఇప్పటికే అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ద్వారా అందుతున్న ప్రయోజనాలతో సంతోషాల్లో మునిగితేలుతున్న అర్చకులు..మరోసారి ప్రయోజనాల పెంపుతో బాగోద్వేగానికి లోనయ్యారు. ప్రజా ప్రభుత్వం తమపై వరాల జల్లు కురిపించిందని ఆనంద భాష్పాలు రాల్చారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖని ఉద్యోగులు, అర్చకులు అభినందనలతో ముంచెత్తారు. దేవాదాయ శాఖ ఉన్నతికి, ఉద్యోగులు, అర్చకుల సంక్షేమమే లక్ష్యంగా సునిశిత దృష్టితో పనిచేస్తున్న మంత్రి కొండా సురేఖ పేరు దేవాదాయ శాఖ చరిత్రలో అజరామరంగా నిలుస్తుందని వారు భావోద్రిక్తులయ్యారు. అర్చకుల ప్రయోజనాలకు మంత్రి కొండా సురేఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్చకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ హర్షం వ్యక్తం చేస్తూ..మంత్రి కొండా సురేఖకు రుణపడి ఉంటామని తెలిపారు.

# మాదిగ మాదిగ ఉప కులాల పల్లె లలో చదువును ప్రోత్సహించుదాం సాధించుకున్న వర్గీకరణ ఫలాలను సంపూర్ణంగా పంచుదాం.

**- వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి**



**ఖమ్మం/వరంగల్ /జూన్13/(పీపుల్స్ న్యూస్ )** మాదిగ పల్లెలో మాదిగ ఉప కులాల పల్లెలో బస్తీల్లో చదువును ప్రోత్సహించుదాం ఎస్సీ వర్గీకరణ ఫలాలను సంపూర్ణంగా అందిద్దామని ఎంఆర్పిఎస్ ఎన్ఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు వరంగల్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో నేడు ఉదయం 10 గంటలకు వరంగల్ మండల ఇంచార్జ్ గంగారపు మల్లన్న మాదిగ అధ్యక్షతన జరిగిన గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా మాదిగ విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను సమీకరించి చదువులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమీక్ష అవగాహన సదస్సుకు జిల్లా ఇన్చార్జి ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించడం సమాజం మొత్తానికి అవగతమేనని అందులో భాగంగా ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మాదిగ మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణంగా అందిపుచ్చుకోవాలంటే అది కేవలం ఒక చదువుతోనే సాధ్యమవుతుంది తప్ప వేరే మార్గం లేదని స్పష్టం చేసినారు అందుకోసం మాదిగ పల్లెలో మాదిగ ఉప కులాల పల్లెలో బస్తీల్లో పిల్లల తల్లిదండ్రులు పిల్లల చదువుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని సక్రమంగా బడికి పోయే విధంగా ప్రోత్సహించాలని చదువులు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సాధించుకున్న వర్గీకరణ ఫలాల ఆశయం నెరవేరదని ఆయన గుర్తు చేసినారు వచ్చే నెల జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం 32వ జన్మదిన వేడుకలను ప్రతి పల్లెలో ప్రతి బస్తీలు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు జండా దిమ్మెలు లేని చోట నూతన ఎమ్మార్పీఎస్ జండా దిమ్మలను నిర్మాణం చేపట్టి జులై ఏడో తేదీన ఒక పండగ వాతావరణం లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాల సంబరాలను అంబరాన్ని తాకే విధంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ అవగాహన చైతన్య సదస్సులో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వక్కల కుమార్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సామేలు మాదిగ సాయిల్ మాదిగ బొజ్జ అలేఖ్య మాదిగ పోలేపాక అనిల్ మాదిగ మైదానం జయంతి మాదిగ వసుకుల స్వరూప మాదిగ బిక్షపతి మాదిగ చిరంజీవి మాదిగ ప్రణీత కోమల మాదిగ జ్యోతి మాదిగ రాధిక కోరనేలు అశోకు ప్రేమ్ కుమార్ మాదిగలు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వాతావరణ మార్పుల వల్ల కాలనుగుణంగా వచ్చే వ్యాధులను (వర్షాకాలం/శీతాకాలంలో) సాధారణంగా సీజనల్ వ్యాధులు అంటారు.గాలి, కలుషిత నీరు మరియు దోమల ద్వారా ఇవి వేగంగా వ్యాపిస్తాయి. వీటిలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరం,టైఫాయిడ్ ప్రధానమైనవి. సరైన పరిశుభ్రత, వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా వీటి బారిన పడకుండా ఉండవచ్చు.
దోమల వల్ల వచ్చే వ్యాధులు డెంగ్యూ లక్షణాలు: తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల నొప్పులు, ఒంటిపై దద్దుర్లు.కారణం: నిల్వ ఉన్న నీటిలో పెరిగే ఈడిస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది.మలేరియా లక్షణాలు: చలితో కూడిన జ్వరం, విపరీతమైన చెమట, ఒళ్లు నొప్పులు చికెన్‌గన్యా లక్షణాలు: తీవ్రమైన కీళ్ల నొప్పులు, జ్వరం, కండరాల నొప్పి.
నీటి ద్వారా వచ్చే వ్యాధులు టైఫాయిడ్ లక్షణాలు: ఎక్కువ రోజులు ఉండే జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి, బలహీనత.కారణం: కలుషితమైన ఆహారం, నీటి ద్వారా సోకుతుంది.
కలరా లక్షణాలు: తీవ్రమైన నీళ్ల విరేచనాలు, వాంతులు, శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం (డీహైడ్రేషన్).గాలి ద్వారా / వైరల్ ఇన్ఫెక్షన్లు వైరల్ జ్వరం :లక్షణాలు: జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు, స్వల్పంగా 3 నుండి 7 రోజుల పాటు జ్వరం ఉండటం.ఫ్లూ లక్షణాలు: సాధారణ జలుబు కంటే తీవ్రంగా ఉండి, గొంతు నొప్పి, అలసట మరయు శరీర నొప్పులు ఉంటాయి.
తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
దోమల తెరలు, దోమల నివారణ మందులను వాడాలి. ఎల్లప్పుడూ కాచి, చల్లార్చిన నీటిని తాగాలి.అత్యవసరం అయితే తప్ప బయట లభించే ఆహారం తీసుకోరాదు.
వైద్యుల సలహా లేకుండా మందులు వాడరాదు.సొంత వైద్యం పనికి రాదు.
యం. రాం ప్రదీప్, జెవివి సభ్యులు, తిరువూరు 9492712836

# అభివృద్ధి పనులకు వేగం పెంచుతున్న మేయర్ కొలగాని శ్రీనివాస్

**జూన్ 13 ,। । కరీంనగర్** కరీంనగర్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మేయర్ కొలగాని శ్రీనివాస్ మరింత వేగం తీసుకొచ్చారు. పలు డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు,తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులకు శంకుస్థాపనలు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు. నగర సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిన మేయర్, పారదర్శక పాలనతో కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# భారీ వర్ష సూచనల మేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం అప్రమత్తం.
















**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 13 (పీపుల్స్ న్యూస్) :** వాతావరణ శాఖ నగరంలో భారీ వర్ష సూచనలు జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ వాటర్ లాగింగ్ ప్రాంతాలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్ అవినాష్ కుమార్, కాజల్, లతో కలిసి ఆయన లక్డీకాపూల్, మసబ్ ట్యాంక్, పంజాగుట్ట శ్మశాన వాటిక, కేబీఆర్ పార్క్ జంక్షన్, తదితర వాటర్ లాగింగ్ పాయింట్లను సందర్శించారు. రోడ్లపై వర్షపు నీరు ఎక్కువ సమయం నిల్వ ఉండకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, నీరు సులువుగా పోయేలా తగిన ఏర్పాట్లు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, విద్యుత్ శాఖ, తదితర ప్రభుత్వ విభాగాల లో నిరంతరం సమన్వయం చేసుకుంటామని వివరించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. వర్షాల సూచనపై వాతావరణ శాఖ, పోలీసుల సూచనలను గమనించి.. అందుకు అనుగుణంగా ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు మ్యాన్‌హోల్స్, తెరిచిన డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాల పట్ల ప్రజలు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగర ప్రజలకు ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బంది ఎదురైతే తక్షణ సహాయం కొరకు డయల్ 100/112ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# వరద ముంపు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన

**హైదరాబాద్ జూన్ 13।**
భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన ముచ్చాపూర్, కొండాపూర్, మియాపూర్ ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ శుక్రవారం పరిశీలించారు. అధికారులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.
డ్రైనేజీ మార్గాల్లో చెత్త, అక్రమ అడ్డంకులు వరద నీటి ప్రవాహానికి ఆటంకంగా మారుతున్నాయని గుర్తించిన కమిషనర్, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు తొలగించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, వర్షాకాలంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో వరద సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# గ్రానైట్ లారీల రవాణాపై అనుమానాలు.కరీంనగర్‌లో చర్చనీయాంశం



**జూన్ 13। కరీంనగర్**
కరీంనగర్ జిల్లాలో భారీ గ్రానైట్ బండలను తరలిస్తున్న లారీల రాకపోకలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.రాత్రి వేళల్లో భారీ గ్రానైట్ రాళ్లతో కూడిన ట్రైలర్ లారీలు సంచరిస్తుండటంతో అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాపై అనుమానాలువ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం మేరకు, కొన్ని ప్రాంతాల్లో అనుమతులకు మించి గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్కడి నుంచి భారీ బండలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ రవాణాకు అవసరమైన అనుమతులు,రాయల్టీ చెల్లింపులు ఉన్నాయా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.గ్రానైట్ తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని, భూగర్భ జలాలపై ప్రభావం పడవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు.ఈ వ్యవహారంపై రెవెన్యూ, గనుల శాఖ అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 కు ఎంపికైన కర్కనాగరాజు.




**కూకట్ పల్లి, జూన్ 13 (పీపుల్స్ న్యూస్):** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి , పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకున్నారు. గోవా రాజధాని పంజిం కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును , ప్రశంసా పత్రాన్ని గోవా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి సుభాష్ పాల్ దేశాయ్ , శ్రీలంక మిస్ ఎర్త్ వియానా పీటర్స్ చేతుల మీదుగా అందుకున్నారు.సోషల్ సర్వీస్ , ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధిలతో మాట్లాడుతూ తనకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు , ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి అనేలిప్ గ్రూప్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. గ్లోబల్ ఐకాన్ 2026 అవార్డు అందుకున్న కర్క ఈ రోజు నాకు చాలా గర్వంగా , భావోద్వేగంగా ఉందన్నారు. గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు లభించిందన్నారు. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుందన్నారు. సామాజిక సేవ , ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం , సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం , సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు , నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం , నమ్మకం నా గొప్ప బలం.నా ప్రయత్నాలను గుర్తించినందుకు గ్లోబల్ ఐకాన్ అవార్డు నిర్వాహకులు అయిన అనేలిప్ గ్రూప్ వారికి కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి , సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.

## అమెరికా (ఆట)మహాసభలకు మామిడాలపల్లి సర్పంచ్ చంద్రమౌళికి గౌరవ ఆహ్వానం



**వీణవంక**
అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 19వ (ఆటా) కన్వెన్షన్ ఌ యూత్ కాన్ఫరెన్స్-2026 మహాసభలకు మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ రామోజు చంద్రమౌళి కి గౌరవ అతిథిగా ఆహ్వానం అందింది. ఈ మహాసభలు జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు అమెరికాలోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్, మేరీల్యాండ్ లో జరగనున్నాయి. ఈ సందర్భంగా తార ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ అధ్యక్షుడు సంకే రాజేష్ చంద్రమౌళికి అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మహాసభల్లో పాల్గొనేందుకు చంద్రమౌళి జూలై 26 నుంచి ఆగస్టు 5 వరకు అమెరికా పర్యటన చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, అమెరికా పర్యటనలో గ్రామాభివృద్ధికి సంబంధించిన ఆధునిక విధానాలు, వినూత్న ఆలోచనలు తెలుసుకొని వాటిని మామిడాలపల్లి అభివృద్ధికి ఉపయోగించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే తెలంగాణలోని కళాకారులు, కళారూపాల అభివృద్ధికి తోడ్పడే అవకాశాలను పరిశీలించే ఉద్దేశంతో కూడా ఈ మహాసభలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. మామిడాలపల్లి గ్రామ సర్పంచ్‌కు లభించిన ఈ గౌరవ ఆహ్వానం పట్ల తార ఆర్ట్స్ అకాడమీ తరపున సంకే రాజేష్ హర్షం వ్యక్తం చేస్తూ, చంద్రమౌళి అమెరికా పర్యటన విజయవంతం కావాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### - రూ. 16,000 లు జరిమానా

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 13 (పీపుల్స్ న్యూస్) :**
మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ. 16,000 లు నాంపల్లి కోర్టు జరిమానా విధించింది. వివరాల ప్రకారం........ 16 సంవత్సరాల మైనర్ బాలికకు నిందితుడైన నాగరాజుతో పరిచయం ఏర్పడింది. అతను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, బాధితురాలి ఇంటికి వచ్చి ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. 2019 ఫిబ్రవరి 25 న బాధితురాలు గర్భం దాల్చినట్లు నిర్ధారణ కాగా, నిందితుడు ఆమెను అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆ తర్వాత 2019 మార్చి 2 న నిందితుడు ఆమెను బలవంతంగా బయటకు తీసుకెళ్లి, దాడి చేసి, లైంగిక వేధింపులకు గురిచేయడమే కాకుండా ఆమె నగ్న చిత్రాలను, వీడియోలను తీశాడు. ఆ తర్వాత, ఆ అశ్లీల చిత్రాలు , వీడియో క్లిప్‌లను చూపిస్తూ బాధితురాలిని తన అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాడు. అంతటితో ఆగక, ఆ వీడియోలను తన స్నేహితులకు చూపిస్తూ బాధితురాలిని బెదిరించడం ప్రారంభించాడు. 2019 జూలై 03 న బాధితురాలిని బెదిరించి నెక్లెస్ రోడ్‌కు తీసుకెళ్లి, అర్ధరాత్రి సమయంలో అక్కడి పొదల్లో ఆమెపై మళ్లీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు తన తండ్రికి ఫోన్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, నిందితుడు ఆమె ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, ఆమెను ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి మారుస్తూ వచ్చాడు. 2019 మార్చి 8 న



బాధితురాలు ఫోన్ ఆన్ చేసి తన తండ్రికి సమాచారం అందించగా, వారు 2019 మార్చి 9న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం కోసం కేసును 'భరోసా' కేంద్రానికి పంపారు. బాధిత బాలికకు , ఆమె కుటుంబానికి భరోసా బృందం నిరంతరం కౌన్సెలింగ్ సెషన్లను నిర్వహిస్తూ, వారికి నైతిక, మానసిక మద్దతును అందించింది. నిందితుడికి , నాంపల్లిలోని ౹xx అదనపు సెషన్స్ జడ్జి నిందితుడు చందానగర్, బషీర్‌బాగ్ కు చెందిన గుమ్మల నాగరాజు (19) కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ. 16,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోక్సో చట్టం కింద నమోదైన కేసులో ఈ శిక్ష ఖరారైంది. శిక్ష పడటం పట్ల బాధితురాలి కుటుంబ సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసు దర్యాప్తులో , కోర్టు విచారణలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వై. నరసింహారెడ్డి, గాంధీనగర్ పి.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీధర్, స్పెషల్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.జె. రామకృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. రాంరెడ్డి, భరోసా లీగల్ కౌన్సిలర్లు టి. కల్పన , ఎ.ఆర్. హిమ మీనన్, భరోసా బృందం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి. సుదర్శన్ , సమన్స్ డ్యూటీ ఆఫీసర్ సాయి రాకేష్ లు సమన్వయంతో సాక్ష్యాలను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. పోలీస్ అధికారులు , భరోసా కేంద్రం అధికారులు చేసిన ఈ ఉమ్మడి కృషిని ఉమెన్ సేఫ్టీ డీసీపీ డాక్టర్ లావణ్య, ఉమెన్ సేఫ్టీ ఏసీపీ ప్రసన్న లక్ష్మి, భరోసా ఇన్స్పెక్టర్ పి. పద్మ నిరంతరం పర్యవేక్షించారు. ఈ కేసులో ప్రతి ఒక్కరూ కనబరిచిన ప్రతిభను, సమన్వయాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు.

## రూ.20 లక్షల అభివృద్ధి పనులకు మేయర్ భూమి పూజ

### - కరీంనగర్ 12వ డివిజన్‌లో పనుల ప్రారంభం



**జూన్ 13 ౹౹ కరీంనగర్** కరీంనగర్ పట్టణంలోని 12వ డివిజన్‌లో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ కులగాన్ని శ్రీనివాస్ భూమి పూజ చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలోని 66 డివిజన్‌లలో ఇప్పటికే రూ.10 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. మిగిలిన డివిజన్‌లలో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. కరీంనగర్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూవివాదానికి సంబంధించిన హత్యాయత్నం కేసులో మరో 14 మంది నిందితుల అరెస్ట్.

**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, జూన్ 13 (పీపుల్స్ న్యూస్) :**
చిర్యాల గ్రామం, సర్వే నెం.156 భూమి వివాదానికి సంబంధించి నమోదైన హత్యాయత్నం కేసులో 14 మంది నింధితులను కీసర పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. వివరాల ప్రకారం. ప్రధాన నిందితులు పల్లె భద్రరెడ్డి, బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పంజా సంజయ్ కుమార్‌లతో కలిసి పై నిందితులు భూవివాద నేపథ్యంలో చిర్యాల గ్రామంలోని వివాదాస్పద భూమి వద్దకు చేరుకుని, అక్కడ విధులు నిర్వహిస్తున్న వాచ్‌మన్ గోదుగు సాయికుమార్‌పై, అలాగే అతనిని రక్షించేందుకు వచ్చిన బాధితులు , సాక్షులపై ఇనుప రాడ్లు, హ్యామర్లు, కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో గాయపడిన బాధితుల వాంగ్మూలాలు, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు , ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుల ప్రమేయం బయటపడింది. అనంతరం ప్రత్యేక పోలీసు బృందాలు పందేటి రాజా, బొఖ్య రమేష్, గొల్లేరు నాగరాజు, మరుత రాజశేఖర్, బంధాల ప్రవీణ్, ,హత్వాల అజయ్ కుమార్, దొంతి నాగ సందీప్, కుంట శ్రీనివాస్, సయ్యద్ అజాం, జమీల్ ఖాన్ , అబ్దుల్ నదీం , ధర్మారపు ప్రియాంక, తన్నేరు శ్రావంతి,



పిండి సుజాత లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, దర్యాప్తు అధికారి ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి , కీసర పోలీసు సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

## హైదరాబాద్‌లో సీఐఎస్‌ఎఫ్ పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా 200 మంది అధికారులు శిక్షణ పూర్తి



**జూన్ 13 ౹ హైదరాబాద్** హైదరాబాద్‌లోని నిసానిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రతాప్ రెజీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 39వ బ్యాచ్ అసిస్టెంట్ కమాండెంట్లు, 19వ బ్యాచ్ సబ్-ఇన్‌స్పెక్టర్లు కలిపి మొత్తం 200 మంది అధికారులు శిక్షణ పూర్తి చేశారు. వీరిలో 76 మంది అసిస్టెంట్ కమాండెంట్లు, 124 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఆధునిక భద్రతా వ్యవస్థలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, సైబర్ భద్రత, డ్రోన్ ముప్పుల నివారణ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించారు. పరేడ్‌లో అధికారులు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పతకాలు ప్రదానం చేశారు. దేశ భద్రతలో సీఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని గవర్నర్ పేర్కొనగా, మారుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానం, క్రమశిక్షణ అవసరమని డీజీ ప్రతాప్ రెంజిన్ అన్నారు. కొత్తగా శిక్షణ పూర్తి చేసిన అధికారులు దేశ సేవలో కీలక బాధ్యతలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# మల్కం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన

### -కమిషనర్, డీజీపీ , సైబరాబాద్ పోలీస్ కమిషనర్







**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, జూన్ 13 (పీపుల్స్ న్యూస్) :**
వర్షపు నీటి పారుదల మెరుగుపడేలా, నీటి నిల్వలు తగ్గేలా , ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన సవరణ చర్యలు చేపడుతున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, సి.వి. ఆనంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), డా. ఎం. రమేష్ లు అన్నారు. కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో మాన్సూన్ సన్నద్ధత , స్పందన చర్యల్లో భాగంగా వారు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లతో కలిసి మల్కం చెరువు పరిసర ప్రాంతాల్లోని నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను సందర్శించి వర్షాల అనంతర పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు అక్కడ అమలులో ఉన్న నీటి నిల్వల నివారణ చర్యలు, వర్షపు నీటి పారుదల పరిస్థితులు, అలాగే సున్నిత ప్రాంతాల్లో చేపట్టిన సన్నద్ధత చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహం సజావుగా కొనసాగేందుకు, నీటి నిల్వలు ఏర్పడకుండా ఉండేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ఈ తనిఖీలలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఇంజినీరింగ్ విభాగం, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు , అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, తక్షణ చర్యలు అవసరమైన ప్రాంతాలను గుర్తించాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాన్సూన్ స్పందన వ్యవస్థ పనితీరును సమీక్షించి, కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన నీటి నిల్వల ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ, అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు , ఇంజినీరింగ్ అధికారులు ప్రస్తుతం కూడా క్షేత్రస్థాయిలోనే ఉండి సైబరాబాద్ వ్యాప్తంగా ప్రధాన నీటి నిల్వల ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు , ఇతర సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ప్రజల భద్రతను కాపాడేందుకు, మాన్సూన్ కాలంలో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు , నగర సన్నద్ధతను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## అంగన్వాడీ సిబ్బందికి పునర్నియామక అవకాశం

**జూన్ 13 ౹ హైదరాబాద్**
అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజీనామా చేసి, అనంతరం ఓడిపోయిన అంగన్వాడీ సిబ్బందికి తిరిగి విధుల్లో చేరే అవకాశం కల్పించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీ చేసి ఉద్యోగాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో వారి అప్పీల్స్‌ను పరిశీలించనున్నారు.
అయితే వారి స్థానాల్లో ఇప్పటికే కొత్త నియామకాలు జరగని సందర్భాల్లో మాత్రమే పునర్నియామకానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల్లో ఓడిపోయిన పలువురు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఊరట లభించనుంది.

## భువనగిరి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలి

**భువనగిరి అర్బన్, జూన్ 13 :** మాజీ సీఎం కేసీఆర్ చొరవతో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు అన్ని పూర్తయిన నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని, నెల రోజుల్ఓ ప్రారంభించకుంటే వీధి వ్యాపారులతో ప్రారంభం చేయిస్తామని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి.కిరణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను శనివారం పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏవి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో వీధి వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని వెజ్ అండ్ నాన్ వెజ్




ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అన్ని వసతులతో నిర్మించడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిపోయిన ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో వీధి వ్యాపారులకు శాపంగా మారిందన్నారు. ఉన్నా కూడా మార్కెట్‌ను పరిశీలించకపోవడం, దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తూ ఉంటే భువనగిరి పట్టణంపై అతనికి ఉన్న ప్రేమ నామ మాత్రమే అని పట్టణ ప్రజలకు అనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సిపి సుమతి పర్యటన

**-భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన మల్కాజిగిరి పోలీసులు**




**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో, జూన్ 13 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితులను అంచనా వేసేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌తో కలిసి బేగంపేటలోని చికోటీ గార్డెన్ ప్రాంతాన్ని సందర్శించారు. వర్షాల ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, ట్రాఫిక్ అంతరాయాలను తొలగించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. వర్షాకాలంలో పోలీసు సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, రహదారులపై ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సుమతి సూచించారు. అదేవిధంగా, వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తక్షణ సహాయం అందించాలని, విపత్తు నిర్వహణ శాఖ, పౌరసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు.

# మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గొల్ల ప్రభు



**చేగుంట జూన్ 13**
చేగుంట మండలం చేగుంట గ్రామానికి చెందిన గొల్ల ప్రభు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుని గా నియమకం బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, బీసీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ అరుణ్ కుమార్,పి.జాతీయ ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ గౌడ్,
టి.కిషోర్ బీసీ జాతీయ యువజన విభాగం అధ్యక్షుడుఎం.రమేష్ కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ లలితయాదవ్,బీసీ కన్వీనర్ మేకల రాములుయాదవ్, బీసీజాయింట్ యాక్షన్ కన్వీనర్వంశీ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేతుల మీదు గా హైదరాబాదులో బీసీ భవన్ నందు ఎన్నిక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణ సంక్షేమం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఓడిఎఫ్ కాలనీలో యజమానుల అక్రమ కట్టడాల పర్వం.. పట్టించుకోని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు!

**అమీన్‌పూర్, జూన్ 13:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఓడిఎఫ్ కాలనీలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అనుమతులు ఒకలా ఉంటే, నిర్మాణాలు మరోలా సాగుతున్నాయి. ఇక్కడ బిల్డర్లతో పనిలేకుండా, నేరుగా ఇంటి యజమానులే నిబంధనలను తుంగలో తొక్కుతూ తమకు నచ్చినట్లుగా అంతస్తులను పెంచుకుంటూ పోతున్నారు.

**అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు:**
స్థానిక యజమానులు కేవలం భూతలం మరియు ఒక అంతస్తు (జిం2) అనుమతులు తీసుకుని, ఆపై అదనపు అంతస్తులను నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా 'పెంట హౌస్'ల నిర్మాణాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం అన్నట్లుగా ఓడిఎఫ్ కాలనీలో యజమానుల అక్రమ కట్టడాలు సాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రమాదకరంగా సెట్ బ్యాక్స్:**
కనీసం 'సెట్ బ్యాక్స్' కూడా వదలకుండా, గాలి, వెలుతురు రాకుండా అడ్డగోలుగా కడుతున్న నిర్మాణాలతో భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యజమానుల ఇలాంటి అక్రమ కట్టడాలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**స్థానికుల డిమాండ్:**
నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి, ఓడిఎఫ్ కాలనీలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలను అరికట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.








# చేగుంట చీకటిలో బృందావన్ టౌన్షిప్

**- నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ సిబ్బంది**




**చేగుంట జూన్ 13**
చేగుంట మండల కేంద్రంలో బృందావన్ టౌన్షిప్ కరెంటు సమస్యలు నిర్లక్ష్యం చేస్తున్న విద్యుత్ సిబ్బంది టౌన్షిప్ లో ఉన్న ప్రజలు మాట్లాడుతూ చేగుంట మండల లో చేగుంట కి కొంచెం దూరంలో బృందావన్ టౌన్షిప్ ఉంటది విద్యుత్ సిబ్బంది మాకు ఏ ప్రాబ్లం వచ్చినా ఫోన్ చేసినా లిఫ్ట్ చేయరు ట్రాన్స్ఫార్మర్ ప్రాబ్లం ఉన్న పట్టించుకోరు లూస్ గా వైర్లను సరి చేయరు ఏఈ ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయరు విద్యుత్ సిబ్బంది మాతో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు పవర్ సప్లై కరెక్టే లేకపోవడం వల్ల ఇంట్లో ఉన్న ఫ్యాన్లు ఫ్రిజ్ లు లైట్స్ కాలిపోతున్నాయి. అధికారులు స్పందించి మాకు కరెంటు ఉండే విధంగా చూడగలరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# రైతుల 20 ఏళ్ల మురుగునీటి కష్టాలకు విముక్తి చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ

**- చేగుంటలో డ్రైనేజీ కాల్వ పనులను ప్రారంభిస్తామని ఉపసర్పంచ్ రఫీ హామీ**

**- రైతుల మురుగునీటి కష్టాలకు విముక్తి ఉపసర్పంచ్ రఫీ**

**?చేగుంట జూన్ 13**
చేగుంట మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా రైతులను వేధిస్తున్న డ్రైనేజీ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ శనివారం కీలక చొరవ తీసుకున్నారు. రైల్వే స్టేషన్, మండల ఆఫీస్ పరిసరాల నుండి వస్తున్న మురుగునీరంతా వడియారం చెరువు పానాది వరకు ప్రవహిస్తూ, సుమారు 80 ఎకరాల పంట పొలాల్లోకి చేరుతుండటంతో పొలాలు బురదమయంగా మారి సాగుకు దూరమయ్యాయని రైతులు పూలబోయిన నాగరాజు, పూలబోయిన ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామసభలో అదనపు కలెక్టర్ గారికి రైతులు తమ బాధలను విన్నవించగా, ఆయన ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ రఫీ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని పొలాలను పరిశీలించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధి హామీ పథకం జేసీబీ ల సహాయంతో త్వరలోనే నడి కాల్వ (మోరీ) నిర్మాణ పనులను ప్రారంభిస్తామని రఫీ స్పష్టం చేశారు. కాగా, ఈ కాల్వ తవ్వకానికి ఎంత స్థలం అవసరమైతే అంత స్థలాన్ని తాము ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రైతు పూలబోయిన ముత్యాలు ప్రకటించారు. తమ పొలాలు మళ్లీ సాగుకు అనుకూలంగా మారేలా పాలకవర్గమంతా తోడ్పాటు అందించాలని రైతులు కోరగా, పనులు వేగంగా పూర్తయ్యేందుకు రైతులందరూ సహకరించాలని ఉపసర్పంచ్ రఫీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పులబోయిన ముత్యాలు, పులబోయిన నాగరాజు, గడ్డమీది పోశాద్రి, గడ్డమీది దేవేందర్, పెద్ద ముత్యాలు,వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.






## శ్రీవారి శుక్రవారం అభిషేకంలో పునుగుపిల్లి ప్రాధాన్యత ఏంటి ఈ మూగ జీవికి దక్కిన అపూర్వ భాగ్యం ఏంటి



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా విరాజిల్లుతోంది. శ్రీవారికి జరిగే అన్ని రకాల ఉత్సవాల్లో, సేవల్లో శుక్రవారం జరిగే అభిషేకం ప్రాశస్త్యమైనది. శుక్రవారం స్వామివారి మూలవర్ల విగ్రహానికి జరిగే అభిషేకం కళ్లారా వీక్షిస్తే జన్మధన్యం అవుతుందని, ఐశ్వర్యప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. ఈ సేవలో పాల్గొనడానికి భక్తులను పరిమితంగా అనుమతిస్తారు. రానున్న 20 ఏళ్ల వరకు శ్రీవారి అభిషేకం టిక్కెట్లు ముందుగానే రిజర్వ్ అయిపోయాయంటే ఆ సేవకు ఎంతటి ప్రశస్తి ఉందో అర్ధమవుతోంది.

**సుగంధ ద్రవ్యాలకు కారకుడు శుక్రగ్రహం**

అత్యంత అరుదుగా లభించే పునుగు, జవ్వాది, కస్తూరి, గోరోచనం వంటి సుగంధ ద్రవ్యాలకు కారకుడు శుక్రగ్రహం. ఈ సుగంధద్రవ్యాలు శుక్రగ్రహ కారకత్వాన్ని తెలియజేస్తాయి. జాతకంలో శుక్రగ్రహ దోషాలు ఉన్నవారు పునుగు పిల్లి తైలంతో దైవానికి అభిషేకం చేస్తే శుక్రగ్రహ దోష నివారణ జరుగుతుంది.

**శ్రీవారి సేవలో**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ప్రతి శుక్రవారం అభిషేకం తర్వాత కాస్తంత పునుగు తైలాన్ని విగ్రహానికి పులుముతారు. "అత్తారు పన్నీరు పునుగు జవాదీ తోడ ముదుపు తెస్తున్నారు మేలుకో" అని అన్నమాచార్య తన కీర్తనలో వివరించడం పునుగు పిల్లి ప్రాశస్త్యాన్ని తెలియజేస్తుంది.

**ఎందరో మహానుభావులు**

పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు, తరిగొండ వెంగమాంబ, భగవద్ రామానుజులు వంటి ఎందరో మహానుభావులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిపై వేలు, వందలు సంకీర్తనలు రచించి "శ్రీవారి" అనుగ్రహం పొందగలిగారు.

**ఏ అదృష్టం చేసుకుందో ఈ మూగజీవి!**

అయితే ఏ కళలూ తెలియని, ఏ పాండిత్యం లేని నోరులేని మూగ జీవి "పునుగుపిల్లి" ఏ అదృష్టం చేసుకుందో, ఎన్ని జన్మల పూజా ఫలమో తెలియదు కాని ఈ అరుదైన జీవికి ఎవరికీ సాధ్యం కాని అద్భుతమైన అదృష్టం కలిగింది. తన శరీరం నుంచి స్రవించే ద్రవంతో శ్రీవారికి అభిషేకం చేయగలిగే భాగ్యాన్ని పొందింది.

**శ్రీవారి అభిషేకంలో పునుగుపిల్లి తైలం**

ప్రతి శుక్రవారం శ్రీనివాసునికి అభిషేకం సేవ ఘనంగా జరుగుతుంది. శ్రీ ఏడుకొండల స్వామి వారి మూల విగ్రహానికి జరిగే ఈ శుక్రవారపు అభిషేకం పునుగుపిల్లి శరీరం నుంచి స్రవించే ద్రవాన్ని పూస్తేనే పూర్తవుతుంది. ఈ పునుగుపిల్లిది ఎంతటి భాగ్యమో కదా!

**మహిమాన్వితమైన తైలం**

శ్రీనివాసుని విగ్రహం శతాబ్దాలుగా నల్లగా నిగనిగలాడుతుండడానికి, ఏ మాత్రం చెక్కు చెదరకుండా ఉండడానికి ఈ పునుగు తైలమే ప్రధాన కారణమని ఆగమ శాస్త్ర అర్చకుల నమ్మకం. ఇంతటి విశిష్టతను సంతరించుకున్న ఈ పునుగుపిల్లి అత్యంత అరుదైనది.

**పునుగుపిల్లి తైలం ఎలా సేకరిస్తారు?**

పునుగుపిల్లి తైలం తీసే విధానంలో ప్రత్యేకత ఉంది. ముందుగా ఇనుప జల్లెడలోని గదిలో పిల్లిని ఉంచుతారు. ఇనుప జల్లెడ గదిపై భాగంలో రంధ్రం ఏర్పాటు చేస్తారు. రంధ్రం ద్వారా చందనపు కర్రను గదిలోకి నిలబెడతారు. 2 సంవత్సరాల తరువాత పునుగుపిల్లి ప్రతి 10 రోజులకు ఒకసారి రకరకాల హావభావాలు ప్రదర్శిస్తూ చందనపు కర్రకు చర్మాన్ని రుద్దుతుంది. ఆ సమయంలో పునుగుపిల్లి చర్మం ద్వారా వెలువడే పదార్థమే పునుగు తైలం. ఈ తైలాన్ని సుగంధ పరిమళాలతో చూర్ణం చేసి మూలవర్లకు చేసే అభిషేకంలో ఉపయోగిస్తారు. ఇలా చేయడం ద్వారా శ్రీవారు శాంతిస్తారని విశ్వాసం.

**స్వామి మహిమకు నిదర్శనం**

పునుగుపిల్లి అంతరించి పోయింది అని అర్చకులు బాధపడుతున్న సమయంలో ఎక్కడ నుంచో గరుత్మంతుడు తన కాళ్లతో ఒక పునుగుపిల్లిని తీసుకుని వచ్చి వేంకటాద్రికొండ పై వదిలాడు. అది చూసిన అర్చకులు ఆ దేవదేవుడు నిత్యం తిరుమలగిరి పై కొలువై ఉన్నారని నమ్మి, దేవదేవుని సహస్రనామాలతో అర్చిస్తున్నారు. నిజంగా స్వామి ఏడుకొండలపై ప్రత్యక్షంగా వెలసి ఉన్నారనడానికి, స్వామి మహాత్యానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి ఉంటుందా! ఈ జన్మలో శ్రీవారి శుక్రవారం అభిషేకంలో పాల్గొనే భాగ్యాన్ని ప్రసాదించమని ఆ ఏడుకొండలవాడిని ప్రార్ధిస్తూ శుక్రవార అభిషేక ప్రియ గోవిందా! మార్జాల కిశోర న్యాయ సంవిధాత గోవిందా

ఓం నమో వేంకటేశాయ! ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## దేవుడికి అరటిపండు, కొబ్బరికాయ ఎందుకో తెలుసా?



మనం ఇంట్లో పూజ చేసినప్పుడు లేదా దేవాలయాలకు వెళ్లినప్పుడు భగవంతుడికి అరటిపండ్లు సమర్పించడం, కొబ్బరికాయలను కొట్టడం చేస్తుంటాం. హిందూ సంప్రదాయం ప్రకారం భగవంతుని పూజలైనా, ఇంట్లో శుభకార్యాలైనా కొబ్బరికాయ కొట్టనిదే పూజ పూర్తి కాదు. అయితే, దైవానికి పూజా సంవిధానంలో పలు పదార్థాలను సమర్పించడంలో ఉన్న ఆంతర్యం ఏంటి? ఈ సందర్భాల్లో ఎలాంటి సంప్రదాయాలను పాటించాలి? అనే ప్రశ్నలకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఆచార్య శ్రీ తాడేపల్లి పతంజలి ఈవిధంగా సమాధానమిస్తున్నారు.

నిజానికి దేవుడికి సమర్పించేది ఏదీ ఎంగిలి కాకూడదని హిందూ సంప్రదాయం చెబుతోంది. ఎంగిలి అంటే ఒకదాని చేత స్పర్శించినది. పువ్వులు స్వామివారి దగ్గర పెడుతున్నాం. అప్పుడు ఆ పువ్వులు ఎంగిలిగా మారాయి. ఎందుకంటే తుమ్మెద వాలి ఉంది, దాని మకరందాన్ని తీసుకుని ఉంటుంది. రకరకాల పూలలో రకరకాల తుమ్మెదలు వాలుతాయి. అవన్నీ కలిసి తేనేతుట్టెను నిర్మిస్తుంటాయి. కాబట్టి, ప్రతి పువ్వు కూడా తుమ్మెద స్పర్శతోని ఉంటుంది. అంటే, ఎంగిలి అయినట్లే! మరి, ఎంగిలి పువ్వును తీసుకొచ్చి మనం స్వచ్ఛమైన పువ్వు కింద భావించి స్వామివారి దగ్గర పెడుతున్నాం. కానీ, స్వామివారికి ఎంగిలి కాకుండా ఉన్నదాన్ని పెట్టాలి. ఎందుకంటే ఎంగిలి చేసినవాటిని భగవంతుని దగ్గర పెట్టడానికి ఏ భక్తునికి కూడా మనసొప్పద్దు. ఈ క్రమంలోనే ఎంగిలి కానిదేమిటి అంటే.. రెండే రెండు ఉన్నాయని చెబుతున్నారు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఆచార్య శ్రీ తాడేపల్లి పతంజలి. అందుకే, ఆ రెండు తప్పనిసరిగా పూజల్లో పెట్టండని శాస్త్రంలో చెప్పారు. అవే, "అరటిపండు, కొబ్బరికాయ". అందుకే, మనం ఏ పూజ చేసినా కూడా హిందూ సంప్రదాయం తెలిసినవాళ్లందరూ తప్పనిసరిగా ఈ రెండింటిని పెడుతుంటారు. కొన్నిచోట్ల దేవాలయాల్లో కొబ్బరికాయలు కొట్టడానికి ప్రదేశాలు దొరకవు. అయితే, కొబ్బరికాయ కొట్టంది గుడిలోకి వెళ్లినటువంటి హిందూ సంప్రదాయవాదికి మనసొప్పదు. ఎక్కడో ఓ చోట కొబ్బరికాయ కొట్టాలి అది తీసుకొచ్చి స్వామివారికి నివేదన చూపించాలి. ఎందుకంటే, ఈ లోకంలో ఏ చెట్టు అయినా సరే ఒక చెట్టు నుంచి పుట్టినటువంటి విత్తనంతో మళ్లీ పుడుతుంది. అంటే, అది ఎంగిలి. ఏ చెట్టునైనా తీసుకోండి.. ఒక చెట్టు నుంచి ఉన్నటువంటిదే విత్తనాల కింద మారుతాయి. ఆ విత్తనం వేస్తేనే మళ్లీ ఇంకో చెట్టు వస్తుంది. కానీ, కొబ్బరి చెట్టుకు మాత్రం అది పుట్టినప్పుడే రకరకాల మొక్కల కింద పుడుతుంది. ఆ మొక్కలను విడివిడిగా నాటుతూ ఉంటుంటాం. కాబట్టి, కొబ్బరికాయకు ఎంగిలి లేదు. అందుకే, కొబ్బరికాయ తప్పనిసరిగా నైవేద్యాల్లో పెట్టారని చెబుతున్నారు ఆధ్యాత్మిక వేత్త ఆచార్య శ్రీ తాడేపల్లి పతంజలి. దైవ దర్శనం తర్వాత శరగోపం తలపై పెడతారు- ఎందుకో తెలుసా? అలాగే, అరటిపండుకూ ఆ రకంగానే ఎంగిలి లేదు అంటున్నారు. అరటిచెట్టు కూడా ఆవిధంగానే రకరకాల అరటిచెట్ల నుంచి వస్తోంది. అంతేకానీ, ఒకే అరటిచెట్టులో ఉండే విత్తనాలు తీసి ఇంకో చెట్టు ఎక్కడా నాటరు. అందువల్ల ఎంగిలితనం అరటిచెట్టు దగ్గర కూడా లేదు. కాబట్టి, ఈ లోకంలో ఎంగిలితనం లేనటువంటివి, స్వచ్ఛమైనటువంటివి ఇవి రెండే అని చెబుతున్నారు ఆచార్య శ్రీ తాడేపల్లి పతంజలి. మిగతా నీళ్లు ఏవైనా సరే వివిధ కారణాల వల్ల ఎంగిలి కావొచ్చునేమో.. కానీ, కొబ్బరినీళ్లు ఎంగిలి కావడానికి ఛాన్స్ లేదు. అటువంటి స్వచ్ఛత కలిగినటువంటిది కొబ్బరికాయ అని అంటున్నారు. కొబ్బరికాయ మనకు ఏం ప్రబోధ చేస్తుందంటే, సాధారణంగా కొబ్బరికాయ కొట్టిన తర్వాత పైన ఉన్న పీచును తీసేయాలి. ఆపై రెండు చిప్పలను అక్కడ పెట్టాలి. కానీ, చాలా మంది పైన ఉన్న పీచును తీయకుండా అలానే పెడుతుంటారు. అలా చేయడం పొరపాటు అంటున్నారు. దానివల్ల మళ్లీ బంధం కలుగుతుందంటున్నారు. లోకంలో ఉన్న బంధాలన్నీ తొలగించేయవయ్యా, మళ్లీ బంధాలు కలిగించే జన్మ నాకు ప్రసాదించకు అని దేవుడిని ప్రార్థించడానికి కొబ్బరికాయపైన ఉండే పీచును తొలగించేయాలంటున్నారు ఆచార్య శ్రీ తాడేపల్లి పతంజలి. అలాగే, ఏ కాయకు లేనటువంటిది త్రినేత్రత్వం. అదే కొబ్బరికాయకు శివుడికి ఉన్నట్లే మూడు కన్నులున్నాయి. కొబ్బరికాయ శివుడు లాంటి జ్ఞానాన్ని మనకు అనుగ్రహిస్తుంది. మొత్తానికి ఎంగిలి కానటువంటి పదార్థాలు కాబట్టి కొబ్బరికాయ, అరటిపండును మాత్రమే ప్రతి గుడిలోనూ పెడతారు. ప్రతి వారూ హిందూ

## 'అమ్మమ్మ'లా కనిపిస్తున్నారా? - "మీ వయస్సును దాచేసే ఫుడ్"పై నిపుణుల సూచనలు



మనం రోజూ తీసుకునే ఆహారంలో కొన్ని పదార్థాలు చర్మం ఆరోగ్యంగా ఉండానికి సహాయపడతాయి. మరికొన్ని మాత్రం చర్మానికి హాని కలిగిస్తాయి. తద్వారా ముడతలు ఏర్పరడం, సన్నని గీతలు, పొడిబారిపోవడం, నిర్జీవంగా తయారవడం లాంటి చర్మ సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. వాటి వల్ల వృద్ధాప్య లక్షణాలు సైతం కనిపిస్తుంటాయట. ఈ క్రమంలో చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే మనం తీసుకునే ఆహారం విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! చక్కెరలు తగ్గించాలి : చాక్లెట్స్, స్వీట్స్, బిస్కెట్స్, బయట దొరికే మిల్క్?షేక్స్, జ్యూస్?లు వంటి షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, చర్మం ముడతలు పడటం వంటి సమస్యలు ఎదురవుతాయట. ఫలితంగా, యవ్వనంలోనే వార్ధక్యపు ఛాయలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, బయట దొరికే వాటికి బదులు ఇంట్లోనే ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసుకోనే పదార్థాలు తినడం మంచిదని సూచిస్తున్నారు. జాబ్?లో చేరడానికి 'టైం' తీసుకుంటున్నారా? - ఆ విరామాన్ని వాడేయండిలా! పాల సంబంధింత ఉత్పత్తులు : పాలు, పెరుగు, వెన్న, మజ్జిగ, పాల సంబంధిత ఉత్పత్తుల నుంచి శరీరానికి ప్రొటీన్లు బాగా అందుతాయి. అవి ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ చీజ్?, ఐస్?క్రీమ్ లాంటి వల్ల కొంతమందిలో మొటిమలు రావడానికి కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

వీటికి దూరంగా :చిప్స్, జంక్?ఫుడ్, డీప్? ఫ్రై చేసిన పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటేనే మేలట. ప్యాకేజ్డ్ ఫుడ్స్?లికి అస్సలు పోకూడదు. ఒకవేళ తప్పనిసరిగా అటువంటి పదార్థాలు తీసుకోవాల్సి వస్తే అందులో ఉప్పు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో ఉప్పు ఎంత తక్కువగా తీసుకుంటే అంత మంచిదట. లేదంటే ముఖం ఉబ్బినట్లుగా కనిపించడం, కళ్ల కింద వాపు వంటి సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. సోడా, కూల్?డ్రింక్స్ మొదలైన వాటికి దూరంగా ఉంటేనే మంచిదట. రోజూ సరిపడినన్ని నీళ్లు తాగడమే కాకుండా ఆ నీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారంలో వీటిని చేర్చుకుంటే :బాదం, పిస్తా లాంటివి క్రమం తప్పకుండా తినడం వల్ల అన్?శ్యాచురేటెడ్ కొవ్వులు, మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివి సమృద్ధిగా లభిస్తాయి. ఈ క్రమంలో బాదం పప్పుల రోజువారీ వినియోగం రుతుక్రమం ఆగిపోయిన మహిని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! చక్కెరలు తగ్గించాలి : చాక్లెట్స్, స్వీట్స్, బిస్కెట్స్, బయట దొరికే మిల్క్?షేక్స్, జ్యూస?లు వంటి షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, చర్మం ముడతలు పడటం వంటి సమస్యలు ఎదురవుతాయట. ఫలితంగా, యవ్వనంలోనే వార్ధక్యపు ఛాయలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, బయట దొరికే వాటికి బదులు ఇంట్లోనే ఆరోగ్యకరమైన రీతిలో తయారు చేసుకోనే పదార్థాలు తినడం మంచిదని సూచిస్తున్నారు. జాబ్?లో చేరడానికి 'టైం' తీసుకుంటున్నారా? - ఆ విరామాన్ని వాడేయండిలా! పాల సంబంధింత ఉత్పత్తులు : పాలు, పెరుగు, వెన్న, మజ్జిగ, పాల సంబంధిత ఉత్పత్తుల నుంచి శరీరానికి ప్రొటీన్లు బాగా అందుతాయి. అవి ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ చీజ్?, ఐస్?క్రీమ్ లాంటి వల్ల కొంతంత మంచిదట. లేదంటే ముఖం ఉబ్బినట్లుగా కనిపించడం, కళ్ల కింద వాపు వంటి సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. సోడా, కూల్?డ్రింక్స్ మొదలైన వాటికి దూరంగా ఉంటేనే మంచిదట. రోజూ సరిపడినన్ని నీమందిలో మొటిమలు రావడానికి కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ళల్లో ముఖ ముడతలు, ఫోటోఏజింగ్ లాంటి అనేక అంశాలను మెరుగుపరుస్తుందని చీ తేలింది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే విటమిన్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినోల్స్ మొదలైనవి బ్లూబెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయటటమాటాల్లో ఉండే లైకోపీన్ యూవీ కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. గ్రీన్ టీ వల్ల శరీరంలో ఎప్పటికప్పుడు కొత్త చర్మ కణాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో చర్మం తాజాగా, యవ్వనంగా కనిపిస్తుందట.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## నవగ్రహాలు ఎక్కువగా శివాలయాల్లోనే ఎందుకు ఉంటాయి? దీని వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యం ఇదే!

గ్రహ సంబంధమైన దోషం ఉందనగానే చాలా మంది అనేక విధాలుగా కంగారు పడిపోతారు. ఇటు శివునికి, అటు నవగ్రహాలకు అభిషేకాలు, జపాలు, దానాలు అంటూ ఆలయాల చుట్టూ తిరుగుతుంటారు. గ్రహసంబంధమైన దోషాలు ప్రశాంతమైన జీవితాన్ని అనూహ్యమైన రీతిలో ప్రభావితం చేస్తాయని భయాందోళనలకి గురి కావడం సహజమే! ఇలాంటి గ్రహ దోషాల నుంచి ఉపశమనం కల్గించడానికి అత్యంత శక్తిమంతమైనవిగా భావించేవి నవగ్రహాలు. అయితే ఎక్కువగా నవగ్రహాలు శివాలయంలోని ఎందుకు వెలసి ఉంటాయి? ఇందుకు ఏదైనా ప్రత్యేక కారణం ఉందా! ఆ వివరాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**నవగ్రహాలు శివాలయాల్లోనే ఎందుకు?**

సాధారణంగా నవగ్రహాలు శివాలయాల్లోనే దర్శనమిస్తాయి. అరుదుగా కొన్ని ప్రాంతాల్లో వైష్ణవ సంబంధమైన క్షేత్రాల్లో కూడా కనిపిస్తుంటాయి. కానీ ఎక్కువ భాగం శివాలయాల్లోనే నవగ్రహాలు వెలసి ఉండడానికి గల కారణాలేంటో చూద్దాం.

**నవగ్రహాల్లో అవినాభావ సంబంధం**

శివాలయాల్లో ఎక్కువగా నవగ్రహాలు వెలసి ఉంటాయి. సాధారణంగా నవగ్రహాలు ఒక ప్రత్యేక మంటపంలో వెలసి ఉంటాయి. కొన్ని ప్రత్యేక క్షేత్రాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ప్రత్యేకమైన మందిరం కనిపిస్తూ ఉంటుంది. అసలు నవగ్రహాలు ఎలా కొలువై ఉన్నప్పటికీ అసలు ఇవి ఎక్కువగా శివాలయాల్లోనే ఎందుకు ఉంటాయనే సందేహం కొంత మందికి కలుగుతుంటుంది. ఈ విషయంలో నవగ్రహాలకు శివునికి ఉన్న ప్రత్యేకమైన సంబంధమే కారణమని అంటారు. వాస్తవానికి నవగ్రహాలకు శివునికి గల సంబంధాన్ని గురించి శాస్త్రంలో చాలా స్పష్టమైన వివరణ ఉంది. అదేంటో చూద్దాం.

**నవగ్రహాల అధిపతి**

సనాతన ధర్మశాస్త్రం ప్రకారం పరమేశ్వరుడు నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో అధిష్టాన



దేవతను నియమించినట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా నవగ్రహాలకు అధిపతి అయిన సూర్యదేవునికి అధిదేవత కూడా శివుడే! ఈ కారణంగానే గ్రహాలన్నీ కూడా శివుడి ఆదేశానుసారమే సంచరిస్తూ ఉంటాయని శాస్త్రంలో వివరించి ఉంది. అందువల్లనే శివాలయాల్లో నవగ్రహ మంటపాలు ఎక్కువగా దర్శనమిస్తూ ఉంటాయి.

**నవగ్రహాలు కవచంగా**

ఇక పరమేశ్వరుడు నవగ్రహాలనే కవచంగా ధరించి ఉంటాడంట! అందుకే పరమేశ్వరుని ఆశ్రయిస్తే ఎలాంటి గ్రహబాధలైనా తొలగుతాయని అంటారు. అందుకు నిదర్శనంగా శ్రీకాళహస్తిలో శివుడు నవగ్రహ కవచంతో దర్శనమిస్తాడు. అందుకే ఈ క్షేత్ర దర్శనంతో గ్రహ దోషాలైనా తొలగుతాయని విశ్వాసం.

**పంచముఖ నాగలింగేశ్వరునిగా**

శ్రీకాళహస్తి రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచముఖ నాగలింగేశ్వరునిగా దర్శనమిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మదేవుడు కూడా అర్చించాడట. ఈ నాగ రూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రం అని పేరు వచ్చింది.

**గ్రహణ కాలంలో కూడా తెరచి ఉంచే ఏకైక ఆలయం**

సాధారణంగా గ్రహణాల సమయంలో దేశంలోని ఆలయాలన్నీ మూసివేస్తారు. కానీ శ్రీకాళహస్తి ఆలయం మాత్రం తెరిచే ఉంటుంది. హిందూ పురాణాల ప్రకారం శ్రీకాళహస్తి అత్యంత శక్తివంతమైన రాహు-కేతు క్షేత్రంగా వెలసి ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. గ్రహణాలు రాహు, కేతువుల వల్లే సంభవిస్తాయి కాబట్టి, ఈ ఆలయానికి ఆ దోషాలు అంటవని భక్తుల నమ్మకం.

**నవగ్రహ కవచం**

శ్రీకాళహస్తిలో వెలసివున్న వాయులింగేశ్వరుడికి సమస్త నవగ్రహాలు, 27 నక్షత్రాలు నిక్షిప్తమై ఉన్న కవచం ఉంటుంది. అందువల్ల ఈ క్షేత్రంలో గ్రహణ ప్రభావం ఉండదని విశ్వసిస్తారు.

**శాంతి అభిషేకాలు**

గ్రహణ సమయంలో ఆలయాన్ని మూసివేయడానికి బదులుగా, స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక గ్రహణ కాల శాంతి అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ సమయంలో స్వామి వారిని దర్శించుకోవడం వల్ల రాహు-కేతు సర్ప దోషాలు, నక్షత్ర దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందువల్ల గ్రహణ సమయంలో కూడా భక్తులు ఇక్కడ పూజలు జరిపించుకుంటారు.


**ఇది కూడా మరో కారణం**

ఇన్ని ప్రత్యేక కారణాలు ఉండడం వల్లనే నవగ్రహాలు ఎక్కువగా శివాలయాల్లోనే దర్శనమిస్తాయి. మరో కారణం ఏమిటంటే సాధారణంగా నవగ్రహాలకు ప్రదక్షిణాలు చేసిన, పూజలు శాంతి జపాలు చేయించుకున్నా, దానాలు ఇచ్చినా ఆ కార్యక్రమం పూర్తయ్యాక శివుని దర్శించాలని శాస్త్రం చెబుతోంది. అందుకే నవగ్రహాలను శివాలయంలో మాత్రమే వెలసి ఉండటానికి ఇది కూడా ఒక కారణం.

# నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్న ట్రాఫిక్ పోలీసులు









**- వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 13 :** ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్నారని సైబరాబాద్ పోలీసులు అన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శనివారం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ , లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్లపై ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ సిబ్బంది ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలుస్తున్నారు. వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సూచనలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు అన్ని పోలీసు యంత్రాంగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయన్నారు.

## బీసీల వాటా బీసీలకు దక్కే వరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి




**వరంగల్, జూన్ 13**
సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కే వరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభలు, బడ్జెట్‌లో వాటా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసి చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కుల జనగణనతో పాటు బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ జూలై 15లోపు మండల కమిటీలను ఏర్పాటు చేసి, ఆగస్టు 23, 24 తేదీల్లో నర్సంపేటలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఐ నాయకులు షేక్ బాష్మియా, పనాస ప్రసాద్ తదితరులు బీసీ హక్కుల సాధన ఉద్యమాలకు తమ మద్దతు ప్రకటించారు. సమావేశంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన

**-- అభివృద్ధి, సంక్షేమానికి స్వర్ణయుగం**




**హనుమకొండ, జూన్ 13**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్‌లోని వేదా బ్యాంక్వెట్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆర్థిక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని నాయకులు పేర్కొన్నారు. వికసిత భారత్--2047 లక్ష్య సాధన దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. డిజిటల్ ఇండియా, స్టార్టప్‌లు, మహిళా సాధికారత, వ్యవసాయం, రక్షణ, రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వంటి కీలక ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నిమ్స్ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్ష

**- నూతన డైరెక్టర్ డా. రాహుల్ దేవ్ రాజ్‌కు శుభాకాంక్షలు**





**(స్పెషల్ కరస్పాండెంట్)హైదరాబాద్,జూన్,13,**
రాష్ట్రంలోని ప్రముఖ వైద్య సంస్థ నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా. రాహుల్ దేవ్ రాజ్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిమ్స్ ఆసుపత్రి రాష్ట్ర ప్రజలకు అత్యంత విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.డా. రాహుల్ దేవ్ రాజ్ సారథ్యంలో నిమ్స్ మరింత ఆధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చెందడంతో పాటు, రోగులకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిమ్స్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఎన్. రాజు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్న డ్రగ్స్



**హైదరాబాద్ :** ఒకప్పుడు మత్తు పదార్థాలు దొరకాలంటే ఎవరికీ తెలియకుండా రహస్య ప్రదేశాల్లో చీకటి వ్యాపారం సాగేది. కొనేవాడు, అమ్మేవాడు నేరుగా కలుసుకుంటేనే ఆ నెట్‌వర్క్ నడిచేది. కానీ ఇప్పుడు సీన్ మారింది. టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు పేరు లేదు. అడ్రస్ లేదు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు నేరుగా ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు? హైదరాబాద్? నగరంలో బైకులు, కార్లు కాదు ఏకంగా అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగిస్తున్నారు.గుట్టుచప్పుడు కాకుండా దందా? : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్తగా అప్డేట్ అయ్యారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్ వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నెంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నెంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కస్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును గుట్టుచప్పుడు కాకుండా తెచ్చేసుకుంటున్నారు.కొరియర్ సంస్థల ద్వారా : ఇక హైదరాబాద్? నగరంలో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్?లాగా ఇంటికే సరఫరా చేస్తున్నారు. నగరంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి డ్రగ్స్ సరఫరా చేయడానికి సొంత బైకులు, కార్లను వాడితే దొరికిపోతామని, ఇప్పుడు ఏకంగా ఓలా, ఉబెర్, రాపిడో వంటి అగ్రిగేటర్ సర్వీసులను, యాప్ బేస్డ్ డెలివరీ బాయ్స్‌ను వాడుకుంటూ ఖాకీల కళ్లు గప్పుతున్నారు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు.కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియాకు చెక్ పెట్టాలంటే పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నిపుణులు చెబుతున్నారు.సరికొత్త అస్త్రాలు సిద్ధం : ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోంది.

# ఆరు ఏళ్లుగా నరకప్రాయం.. కృష్ణ బృందావన్ కాలనీ మార్గంలో రోడ్లేవి?

**- శాశ్వత పరిష్కారం కోసం కాలనీవాసుల వేడుకోలు.. స్పందించని అధికారులు!**







**అమీన్‌పూర్, జూన్ 13:** సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బంధం కొమ్ము నుండి కృష్ణ బృందావన్ కాలనీ, శ్రీధామ్ హిల్స్, హిల్ టాప్, త్రిపుర కాలనీలకు వెళ్లే రహదారి పరిస్థితి గత ఆరు సంవత్సరాలుగా అత్యంత అధ్వాన్నంగా మారింది. అప్పట్లో ఉన్న మున్సిపాలిటీ నుండి నేటి జీహెచ్ఎంసీ వరకు పాలన మారినా, కాలనీవాసుల కష్టాలు మాత్రం తీరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు, ఈ ప్రాంతం జలమయమై చిన్నపాటి చెరువును తలపిస్తోంది.

**5 వేల మంది జనాభా.. 15అపార్ట్‌మెంట్లు.అయినా నిర్లక్ష్యమేనా?**
ఈ కాలనీల పరిధిలో సుమారు 5 వేల మందికి పైగా నివాసితులు ఉన్నారు. దాదాపు 15కు పైగా అపార్ట్‌మెంట్లు ఉన్నప్పటికీ, ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి రోడ్ల సమస్య అపరిష్కృతంగానే ఉంది.

**సరైన రహదారి లేక కాలనీవాసుల నిత్య నరకం:**
ప్రమాదకర ప్రయాణం: సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికే అనేకసార్లు జారిపడి గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు.
స్కూల్ బస్సుల తిరస్కరణ: రహదారి పరిస్థితి దారుణంగా ఉండటంతో పాఠశాల బస్సులు కాలనీ లోపలికి రావడానికి ఇబ్బంది పడుతున్నాయి. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతిరోజూ అసౌకర్యానికి గురవుతున్నారు.రవాణా కష్టాలు: రహదారి గుంతలమయంగా ఉండటంతో ప్రైవేట్ క్యాబ్ సర్వీసులు, ఆటోలు కూడా రైడ్‌లను తిరస్కరిస్తున్నాయి. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రావడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని వాపోతున్నారు.వర్షాకాలంలో దుర్భరం: వర్షాకాలం వచ్చిందంటే చాలు, రోడ్లు మొత్తం బురదమయమై నరకప్రాయంగా మారుతున్నాయి.

**శాశ్వత పరిష్కారం చూపండి.. రోడ్లు వేయండి!**
"రోడ్లు శాంక్షన్ అయ్యాయని అధికారులు చెబుతున్నా, పనులు ఎందుకు మొదలుపెట్టడం లేదు?" అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఆరు సంవత్సరాలుగా పడుతున్న ఈ ఇబ్బందుల నుండి తమకు విముక్తి కల్పించాలని, శాశ్వత పరిష్కారం చూపి తక్షణమే రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కృష్ణ బృందావన్ కాలనీవాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, తక్షణమే స్పందించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

ఆదివారం,
జూన్ 14, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
10

# పెద్ది సినిమా లో ట్రైన్ వచ్చింది...సాలూరు కి రియల్ లైఫ్ లో ట్రైన్ ఎప్పుడో

**- పార్వతీపురం మన్యం జిల్లా సమాచార హక్కు రక్షణా చట్టం 2005 జిల్లా ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ శర్మ పాణిగ్రహి**



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,జూన్ 13 సాలూరు మండలం విజయనగరం జిల్లా లో వెనుకబడిన ప్రాంతం గా ఉంది.జ్యూట్ పరిశ్రమ మూత పడిన తరువాత నూతనం గా ఎటువంటి పరిశ్రమ రాలేదు.లారీ పరిశ్రమ తప్ప వేరే అవకాశం లేక చదువుకున్న వారు వలస పోతున్నారు.ఒకప్పుడు సాలూరు కి ట్రైన్ ఉండేది...తదుపరి ట్రైన్ బస్సును ఆపేశారు.సాలూరు యువత, మేధావులు అంతా నాయకులకు,అధికారులకు అర్జీలు పెట్టి సాలూరు కి ట్రైన్ కావాలని గళం వినిపించాల్సిన సమయం ఆసన్నమయింది...పెద్ది వలన సినిమా లో ట్రైన్ వచ్చింది... సాలూరు కి ఎలా? ఎప్పుడూ? ట్రైన్ వచ్చునో కాలమే సమాధానం చెబుతుంది అనేది ప్రజల మాట...

# బిబ్రా గ్రామం లో విద్యుత్ వైర్లు వేలాడుతుండడంతో ప్రజల్లో ఆందోళన



కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జూన్ 13, కొమరంబీమ్ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం బిబ్రా గ్రామపం చాయతీ పరిధిలో విద్యుత్ వైర్లు ప్రమాద కరంగా వేలాడుతుండడంతో స్థానిక ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వైర్లు ఇళ్లకు రహదారులకు అత్యంత సమీపంలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ శాఖలో ఇతర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, పాదాచారుల, భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,గ్రామంలో నిట్టూరి బాపు, నిట్టూరి నానయ్య ఇండ్ల పై విద్యుత్ తీగలు వెలాడుతున్నాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, ఇట్టి విషయం పై లైన్ ఇన్స్పెక్టర్ ను చరవాణి ద్వారా సంప్ర దించగా సానుకూలంగా స్పందించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, వేలాడుతున్న విద్యుత్ వైర్లను మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీకి పీసీసీ షోకాజ్ నోటీసులు




హైదరాబాద్ : జూన్ 13,కాంగ్రెస్ పార్టీ డబ్బులకు అమ్ముడుపోయే పార్టీగా తయారైందని డబ్బులు పెట్టి పదవులు తీసుకుంటున్నారంటూ సొంత పార్టీపై మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేసినట్లుగా వైరల్ అవుతున్న వ్యాఖ్యలపై టీపీసీసీ సీరియస్ అయింది.ఇందులో మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయంటూ వచ్చిన ఆరోపణలపై పార్టీ అధిష్టానం ఆయనపై చర్యలకు సిద్ధమైంది. షబ్బీర్ అలీతో వివాదం విషయంలో గతంలోనే చంద్రశేఖర్ రెడ్డికి నోటీసులు జారీ చేసిన పీసీసీ తాజాగా షబ్బీర్ అలీకి సైతం నోటీసులు జారీ చేసింది. షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ షబ్బీర్ అలీ ఆరోపణల పై తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదన్నారు. నా ఆస్తులు, నా వ్యక్తిత్వం నేను ఏంటో నిజామాబాద్ ప్రజలకు తెలుసు అన్నారు.చంద్రశేఖర్ రెడ్డిని స్వయంగా షబ్బీర్ అలీ సీఎం సమక్షంలో చేర్పించారు.ఇన్నాళ్లు రాజకీయాల్లో ఉండి షబ్బీర్ అలీ అలా మాట్లాడటం సబబు కాదన్నారు. మహిళలను చులకన చేసి మాట్లాడటం విచారకరం అని వైరల్ అవుతున్న ఆడియో క్లిప్ ఏడాది కిందట మాట్లాడినదన్నారు. ఆ ఆడియో ఇప్పుడు బయటకు వచ్చిందన్నారు. కాగా మహేశ్ కుమార్ గౌడ్ కు షబ్బీర్ అలీకి మధ్య విభేదాలు తలెత్తాయని దీంతో ఈ వ్యవహారం ఎటువైపు మళ్లబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమారు



గుర్రంపోడు , జూన్ 13: బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. జూన్ 3న తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఒక ప్రమాదంలో గాయపడిన జూనుతుల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్యను శనివారం భగత్ కుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు..అనంతరం సుల్తాన్పురంలో కాకులారం బజారు, వెంకటాపురం(ఎస్)లో బచ్చనబోయిన సత్తయ్య, తేనేపల్లిలో గాదేపాక మల్లేష్, కొప్పోలులో గ్రామశాఖ అధ్యక్షుడు కొత్ర శ్రీను, తరి వెంకటమ్మలను కూడా ఆయన పరామర్శించారు.అమెరికా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ నాగులవంచ నర్సింహారావు సహకారంతో బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ్, మాజీ అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, నాయకులు కూనూరు సైదిరెడ్డి, ఐతగోని కృష్ణ గౌడ్, కామళ్ల నర్సింహ, దోటి గణేష్, ఏలుకొండ నగేష్, వల్కి చంటి తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్




గుర్రంపోడు :జూన్ 13 :బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే అసలైన బలమని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. గుర్రంపోడు మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ ప్రక్రియ ద్వారా ఓటరుగా నమోదు చేయించేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటరు జాబితాల సవరణపై చురుగ్గా పనిచేయాలన్నారు.ఈ నెల 16న హాలియా పట్టణంలోని లక్ష్మి నర్సింహా గార్డెన్లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ, ఓటరు నమోదు కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు భగత్ కుమార్ తెలిపారు

# గురుదక్షిణ సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రి వద్ద అన్నప్రసాదం

**-మహ్మద్ మెహరాజ్ పాషా పుట్టినరోజు సందర్భంగా కుమారుడు మహ్మద్ అమన్ పౌష్టికహారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు....**




వరంగల్ జిల్లా: 13 జూన్ సాటి మనిషి ఆకలి తీర్చడమే పరమార్థంగా భావించి, గురుదక్షిణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎంజీఎం ఆస్పత్రి దగ్గర మహోన్నత అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆకలి తీర్చి..ఆదరించి..ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా సమా జంలో ఒకపూట భోజనానికి కూడా నోచుకోని అవుట్ పేషెంట్స్ మరియు రోగి సహాయకులు అనాథలు, అభాగ్యులు, కడు పేదలు, యాచకులు, రోజువారీ కూలీలు, వలస కార్మికులు మరి యు ప్రయాణికులకు ఎంతో ప్రేమతో, తృప్తిగా భోజనాన్ని వడ్డించారు.సమాజంలో ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా నిలవడం అన్నిటికన్నా గొప్ప సేవ అని ఈ సందర్భంగా పలు వురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు మెహరాజ్ పాషా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా : గురుదక్షిణ సంస్థ గత ఐదు సంవత్సరాలుగా పలుమార్లు సంస్థకు తమ వంతు సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, సంస్థ తలపెట్టిన 'నిత్యాన్నదాన సత్రం' నిర్మాణంలో కూడా తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకట ించారు." ఒకప్పుడు కేవలం ఐదు పది మందితో ప్రారంభమై, ఇవ్వాళ రోజుకు 200 మందికి పైగా ఆకలి తీర్చే స్థాయికి ఈ సంస్థ ఎదగడం ఆనందదాయకం అని అన్నారు. మంచి మనసున్న దాతలు ముందుకు రావడం వల్లే ఇంత పెద్ద ఎత్తున అన్నదానం సాధ్యమవుతోందని, భవిష్యత్తులో మరికొంత మంది దాతలు సహాయం అందించి ఈ "నిత్యాన్నదాన యజ్ఞం" నిరంతరాయంగా, ఆగకుండా కొనసాగేలా సహకరించాలని నిర్వాహకులు కోరారు.గురుదక్షిణ సంస్థకు సహాయం చేయాలనుకునే వారు లేదా మరిన్ని వివరాల కోసం ఈ క్రింది నంబర్లో సంప్రదించవచ్చు:నిర్వాహకులు: ధనలక్ష్మి -- శ్రీనివాస్ ఫోన్ నంబర్:7382873955

# తెలంగాణ కాంగ్రెస్‌లో 'కోవర్టుల' వేట..

**- స్వయంగా రంగంలోకి దిగిన సీఎం రేవంత్**
**- కోవర్టులు, లీకుల వీరుల ఆట కట్టిస్తాం..**



హైదరాబాద్ : జూన్ 13, :రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల పర్వంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేగుతోంది.ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శనివారం మరోసారి అత్యంత కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలోనే ఉంటూ నష్టం చేకూరుస్తున్న వారిపై ఆయన ఘాటుగా స్పందించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వ్యవహారాన్ని పార్టీ అధిష్ఠా నంతో పాటు రాష్ట్ర నాయకత్వం కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. దీని వెనుక అసలేం జరిగిందనే కోణంలో ఇప్పటికే అంతర్గత విచారణ ముమ్మరంగా సాగుతోందని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే రంగంలోకి దిగారని, ఎక్కడ పొరపాటు జరిగింది, ఎవరి ప్రమేయం ఉందనే విషయాలపై ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

**- కోవర్టులు, లీకుల వీరుల ఆట కట్టిస్తాం..**


పార్టీ అంతర్గత సమాచారాన్ని, వ్యూహాలను బయటకు చేరవేస్తున్న వారిపై టీపీసీసీ చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే ప్రతిపక్షాలకు లబ్ధి చేకూరుస్తున్న కోవర్టులు ఎవరో గుర్తించే పనిలో నాయకత్వం నిమగ్నమైందని ఆయన పేర్కొన్నారు. "ఈ వ్యవహారంలో లీకుల వీరులు ఎవరో.. గ్రీకు వీరులు ఎవరో త్వరలోనే అందరికీ బయటపడుతుంది" అంటూ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. నామినేషన్ తిరస్కరణకు కార ణమైన బాధ్యులపై, పార్టీకి నమ్మకద్రోహం చేసిన కోవర్టులపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోందని ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. త్వరలోనే ఈ లీకుల వెనుక ఉన్న అసలు సూత్రధారుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# బరువు తగ్గేందుకు కొత్తగా ట్రెండ్ అవుతున్న 9-1 హెల్త్ రూల్.. ఏంటిది.. ఏం చేయాలి..?



బరువు తగ్గేందుకు కొత్త కొత్త డైట్‌లు, ఫిట్‌నెస్ చాలెంజ్‌లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందుతున్న ఈ రోజుల్లో, సులభంగా పాటించగలిగే ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అలాంటి విధానాల్లో ప్రస్తుతం ప్రాచుర్యం పొందుతున్నది 9-1 హెల్త్ రూల్. కఠినమైన ఆహార నియమాలు లేదా ఆకలి మానేసే డైట్‌లకు బదులుగా, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవడంపై ఈ పద్ధతి దృష్టి పెడుతుంది. 9-1 హెల్త్ రూల్‌లో రోజంతా పాటించాల్సిన తొమ్మిది ఆరోగ్యకరమైన అలవాట్లు ఉంటాయి. ఇవి పోషకాహారం, శారీరక చలనం, నీటి వినియోగం, నిద్ర, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను సమతుల్యంగా మెరుగుపరచడంలో సహాయపడతాయి. కేవలం కేలరీలు లెక్కించడం కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని స్థిరంగా కొనసాగించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.9 గంటల పాటు శరీరం చురుగ్గా ఉండాలి..ఈ నియమం ప్రకారం రోజుకు 9 గంటల పాటు శరీరం చురుకుగా ఉండేలా చూసుకోవాలి. దీని అర్థం 9 గంటలపాటు వ్యాయామం చేయడం కాదు. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోకుండా నడవడం, నిలబడటం, ఇంటి పనులు చేయడం, మధ్య మధ్యలో స్ట్రెచింగ్ చేయడం వంటి చిన్న చిన్న కదలికలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలి. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి. తగినంత నీరు శరీర జీవక్రియలను మెరుగుపరచడంతోపాటు జీర్ణక్రియ, శక్తి స్థాయిలు, ఆకలి నియంత్రణకు కూడా సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో కనీసం ఏడు సర్వింగ్స్ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. ఇవి ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందించడంతోపాటు ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి.ప్రోటీన్లను తీసుకోవడం ముఖ్యం..ప్రతిరోజూ ఆరు భాగాల ప్రోటీన్ ఆహారం తీసుకోవడం కూడా ఇందులో భాగం. ప్రోటీన్ కండరాలను కాపాడటంలో, శరీర పునరుద్ధరణలో, ఆకలిని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అల్ట్రా ప్రాసెస్డ్ లేదా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను వారానికి ఐదు సందర్భాల కంటే ఎక్కువ తీసుకోకూడదు. ఇలా చేయడం ద్వారా అధిక చక్కెర, ఉప్పు, అనారోగ్యకర కొవ్వుల వినియోగాన్ని తగ్గించవచ్చు. రోజులో కనీసం నాలుగు సార్లు చిన్న విరామాలు తీసుకుని నడవడం లేదా స్ట్రెచింగ్ చేయాలి. దీర్ఘకాలం కూర్చోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం ఏడు గంటల నాణ్యమైన నిద్ర అవసరమని ఈ నియమం చెబుతోంది. సరిపడా నిద్ర ఆకలిని నియంత్రించే హార్మోన్ల పనితీరును మెరుగుపరచడంతోపాటు బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది.ఒత్తిడిని తగ్గించాలి..వినోదం కోసం ఉపయోగించే స్క్రీన్ల నుంచి రోజుకు కనీసం రెండు గంటలు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇది శారీరక చలనం పెరగడానికి, నిద్ర నాణ్యత మెరుగుపడడానికి సహాయపడుతుంది. అలాగే రోజుకు కనీసం ఒక గంట సమయాన్ని స్వయంగా తన కోసం కేటాయి ంచుకోవాలని సూచిస్తున్నారు. పుస్తకాలు చదవడం, ధ్యానం చేయడం, హాబీలకు సమయం కేటాయించడం లేదా విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఒత్తిడి తగ్గడం వల్ల భావోద్వేగాల ప్రభావంతో అధికంగా తినే అలవాటు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 9-1 హెల్త్ రూల్ వెంటనే బరువు తగ్గించే అద్భుత సూత్రం కాదు. అయితే ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు, ఎక్కువ శారీరక చలనం, తగినంత నీరు, మంచి నిద్ర, తక్కువ ఒత్తిడి వంటి అంశాలను ప్రోత్సహించడం ద్వారా దీర్ఘకాలికంగా బరువు నియంత్రణకు సహాయపడుతుంది. ఈ పద్ధతి కఠినమైన డైట్‌ల కంటే ఆరోగ్యకరమైన అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవడంపై దృష్టి పెడుతుంది. క్రమం తప్పకుండా పాటిస్తే క్రమంగా, స్థిరంగా బరువు తగ్గడమే కాకుండా మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.


# పిల్లలకు ఫోన్లను ఇచ్చే విషయమై స్వీడన్ కీలక నిర్ణయం.. తల్లిదండ్రులకు సూచనలు..



పిల్లల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో స్వీడన్ ప్రజారోగ్య సంస్థ కీలక సిఫారసు చేసింది. 13 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పిల్లలకు వ్యక్తిగత స్మార్ట్‌ఫోన్ ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించింది. స్మార్ట్‌ఫోన్‌ల వల్ల పిల్లలు ఎదుర్కొనే ఆరోగ్య, సామాజిక, మానసిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు ఇవ్వడంపై నిర్వహించిన అధ్యయనాలు, ఇంటర్వ్యూల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో సులభంగా సంప్రదింపులు కొనసాగించడానికి ఫోన్లు ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి వల్ల కలిగే ప్రమాదాలు ప్రయోజనాల కంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లల్లో ఏకాగ్రత లోపానికి దారితీస్తుందని, సామాజిక ఒత్తిడిని పెంచుతుందని, హానికరమైన కంటెంట్, అనుచిత వ్యక్తుల పరిచయాలకు అవకాశం కల్పిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా అధిక స్క్రీన్ టైమ్ కారణంగా నిద్ర నాణ్యత దెబ్బతినడం, ఫోన్ వినియోగంపై వ్యసనంలాంటి అలవాట్లు ఏర్పడే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు.ఇంటర్నెట్ వద్దు..తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్ ఇవ్వాల్సిన అవసరం ఉంటే, ఇంటర్నెట్ సౌకర్యం లేని సాధారణ మొబైల్ ఫోన్‌ను ఇవ్వాలని సంస్థ సూచించింది. దీని ద్వారా అవసరమైన కమ్యూనికేషన్ కొనసాగుతూనే, స్మార్ట్‌ఫోన్‌ల వల్ల కలిగే అనేక ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపింది. ఈ సిఫారసులు స్వీడన్‌కు పొరుగు దేశాలైన డెన్మార్క్, ఫిన్లాండ్ అమలు చేస్తున్న మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. కుటుంబాలు రోజువారీ జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సూచనలు ఉపయోగపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలపై స్క్రీన్ల ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి స్వీడన్ ప్రభుత్వం ఇప్పటికే ప్రజారోగ్య సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఈ ఏడాది జూన్‌లో పిల్లలతో సమయం గడిపేటప్పుడు తల్లిదండ్రులు కూడా తమ మొబైల్ ఫోన్లను పక్కన పెట్టాలని సంస్థ సూచించింది.

9వ తరగతి వరకు ఫోన్లు వద్దు..ఇక జనవరిలో స్వీడన్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిదో తరగతి వరకు చదివే విద్యార్థులు, అంటే సుమారు 15 నుంచి 16 ఏళ్ల వయస్సు వరకు ఉన్న పిల్లలు పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు ప్రకటించింది. డిజిటల్ పరికరాల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడేందుకు కుటుంబాలు, పాఠశాలలు, ప్రభుత్వాలు కలిసి సమతుల్యమైన విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రసవానంతరం చాలా మంది మహిళల్లో పెరుగుతున్న టైప్ 2 డయాబెటిస్ సమస్య.. నిపుణులు ఏమంటున్నారు..?



ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువ మహిళల్లో ఈ వ్యాధి మరింత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఒకప్పుడు వృద్ధాప్యంలో ఎక్కువగా కనిపించే వ్యాధిగా భావించిన టైప్-2 డయాబెటిస్ ఇప్పుడు యువతను, ముఖ్యంగా 40 ఏళ్లలోపు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చిన్న వయస్సులోనే ఈ వ్యాధి సోకితే గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలు త్వరగా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇటీవల విడుదలైన అధ్యయన నివేదిక ప్రకారం 2017 నుంచి 2024 మధ్య 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 మధుమేహం నిర్ధారణలు 47 శాతం పెరిగాయి. అదే సమయంలో 40 నుంచి 79 ఏళ్ల వయస్సు కలిగిన మహిళల్లో ఈ పెరుగుదల 22 శాతంగా నమోదైంది. పురుషుల్లో కూడా పెరుగుదల కనిపించినప్పటికీ, 40 ఏళ్లలోపు పురుషుల్లో ఈ సంఖ్య 34 శాతం మాత్రమే పెరిగింది. దీంతో యువ మహిళల్లో పెరుగుతున్న మధుమేహం సమస్యపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా.. భారతదేశం తరఫున అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ క్రమంలో 39 ఏళ్ల 44 రోజుల వయసున్న రోహిత్.. 1989 నాటి మొహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరఫున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు.గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు. 2007లో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో తొలి నాలుగైదేళ్లు తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2007 విన్నింగ్ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న అతడు.. ఆ తర్వాత అవకాశాలు కోల్పోయాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2011లో జట్టులో చోటు దక్కించుకోలేక నిరాశకు లోనయ్యాడు. ఈ సమయంలో ధోనీ నిర్ణయం రోహిత్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అప్పటివరకూ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే.. హిట్‌మ్యాన్‌ను.. ధోనీ ఓపెనర్‌గా బరిలోకి దించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. కీలక ఆటగాడిగా మారడంతో పాటు.. టీమిండియా మేటి కెప్టెన్‌లలో ఒకడిగా రికార్డు క్రియేట్ చేశాడు.వన్డే ప్రపంచకప్ 2023 భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నా రోహిత్ మాత్రం తన నాయకత్వ లక్షణాలతో అదరగొట్టాడు. తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్ అందించాడు. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. వన్డే ప్రపంచకప్ టైటిల్ కల నెరవేరాలంటే రోహిత్ శర్మకు.. వచ్చే 18 నెలలు కీలకం కానుంది.

# టీమిండియా తరఫున డెబ్యూ చేసిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్

భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య ధర్మశాల వేదికగా జరగాల్సిన తొలి వన్డే ఎట్టకేలకు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ ఆలస్యం కావడంతో మ్యాచ్‌ను ఇరు జట్లకు 25 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా తరఫున హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా.. గాయం తర్వాత రోహిత్ శర్మ రీఎంట్రీ ఇస్తున్నాడు.భారత్, అఫ్ఘానిస్థాన్ జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. నిజానికి ధర్మశాల వేదికగా మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సింది. కానీ వర్షం అంతరాయం కలిగించడంతో టాస్ ఆలస్యమైంది. చివరకు వరుణుడు కరుణించడంతో అంపైర్లు టాస్ వేశారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున కుదించారు.ఈ మ్యాచ్‌లో టీమిండియా తరఫున ఇద్దరు ప్లేయర్లు డెబ్యూ చేశారు. ఐపీఎల్‌లో సత్తాచాటిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్.. భారత జట్టు తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్నారు. హర్ష్ దూబె ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ తరఫున ఆడాడు. 8 మ్యాచులలో 8 వికెట్లు తీశాడు. యశస్వి జైశ్వాల్, ప్రిన్స్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. రోహిత్ శర్మతో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనుండగా.. విరాట్ కోహ్లీ 3వ స్థానంలో ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు దిగనున్నాడు. మరోవైపు తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ చెప్పాడు. ఇద్దరు పేసర్లు, ఒక ఆల్‌రౌండర్, ముగ్గురు స్పిన్నర్లతో తాము బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించాడు. కాగా గాయం కారణంగా ఐపీఎల్ 2026లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రోహిత్ శర్మ.. ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇస్తున్నాడు. దీంతో అతడు ఎలాంటి



ప్రదర్శన చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లో ఆడితేనే అతడు వన్డే ప్రపంచకప్ 2027 రేసులో ఉండే అవకాశం ఉంది.తుది జట్లు ఇవే..టీమిండియా: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుంర్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ , అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణఅఫ్ఘానిస్థాన్: ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సెదికుల్లా అటల్, రెహ్మత్ షా, హష్మతుల్లా షాహిది (కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్‌జాయ్, మహమ్మద్ నబీ, రషీద్ ఖాన్, మహమ్మద్ సలీమ్ సఫీ, ఘజన్‌ఫర్, జియా ఉర్ రెహ్మాన్ షరిఫ్

# యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్

- యశస్వికి వన్డేల్లో అవకాశం కల్పించాలి
- మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్ అని, అతనికి వన్డేల్లో అవకాశం కల్పించాలని సూచించాడు. వైట్‌బాల్ క్రికెట్ ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉందని, కానీ జట్టులో చోటు లేదని తెలిపాడు.టెస్ట్ ఫార్మాట్‌లో రెగ్యులర్ ఓపెనర్‌గా కొనసాగుతున్న యశస్వి జైస్వాల్‌కు వన్డే ఫార్మాట్‌లో మాత్రం అవకాశం దక్కడం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతుండటంతో యశస్వికి వన్డే టీమ్‌లో చోటు లేకుండా పోయింది. ఒకవేళ వచ్చినా ఎక్కువగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. తాజాగా విరాట్ కోహ్లీ గాయంతో యశస్వి జైస్వాల్‌కు అఫ్ఘాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం వచ్చింది. కానీ తుది జట్టులో అవకాశం దక్కుతుందా అంటే అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే వీరేంద్ర సెహ్వాగ్.. భవిష్యత్తులో యశస్వి జైస్వాల్ మూడు ఫార్మాట్లలో ఆడుతాడని జోస్యం చెప్పాడు. 'యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు కేవలం నాలుగు వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో ఒక సెంచరీ నమోదు చేశాడు. కానీ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. ఎందుకంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. రోహిత్ శర్మ ఇంకా వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు. దాంతో ఓపెనర్ స్లాట్ ఖాళీగా లేదు. త్వరలోనే రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.అప్పుడు యశస్వి జైస్వాల్‌కు ఓపెనర్‌గా అవకాశం దక్కుతుంది. అయితే అతనికి రుతురాజ్ గైక్వాడ్ నుంచి పోటీ తప్పదు. జట్టులోకి ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటే మాత్రం యశస్వి జైస్వాల్ తప్పకుండా ఉంటాడు.

# కేన్ రిటైర్మెంట్‌పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

న్యూజిలాండ్ దిగ్గజ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అండర్-19 రోజుల నుంచి తమ మధ్య ఉన్న ప్రత్యర్థిత్వం కాలక్రమేణా గొప్ప స్నేహంగా ఎలా మారిందో కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంపై ఇద్దరూ పంచుకున్న ఆలోచనలు ఎప్పటికీ ప్రత్యేక జ్ఞాపకాలుగా ఉంటాయని పేర్కొన్నాడు. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా అంటూ కేన్‌కు శుభాకాంక్షలు తెలిపాడు.ప్రపంచ క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా పేరు పొందిన న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఓ పక్క ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లీష్ గడ్డపై పర్యటనలో ఉన్న కేన్.. అనూహ్యంగా ఆటకు వీడ్కోలు పలికాడు. రెండో టెస్టు ప్రారంభానికి ముందు అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో క్రికెట్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాడు. అయితే ఈ నిర్ణయంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పందించాడు. రిటైర్మెంట్ ప్రకటన తర్వాత కేన్ విలియమ్సన్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. అతడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు



చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. "ప్రత్యర్థులుగా ప్రారంభమైన మన ప్రయాణం.. కాలక్రమేణా స్నేహంగా మారింది. ఎన్నో ఏళ్లుగా నీ ఆటను చూస్తూ.. నీతో పోటీ పడటం గొప్ప అనుభవంగా భావిస్తున్నా. అంతకంటే ఎక్కువగా క్రికెట్‌తో పాటు వ్యక్తిగత జీవితంపై మనం పంచుకున్న ఆలోచనలు విలువైనవిగా అనిపిస్తాయి. మనమిద్దరం కలిసి మాట్లాడుకున్న క్షణాలు నాకు ప్రత్యేక జ్ఞాపకంగా నిలుస్తాయి. నీ జీవితంలో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. క్రికెట్ కోసం నీ సర్వస్వాన్ని ధారపోశావు. ఇప్పుడు ఆ విజయాలను ఆస్వాదించే సమయం వచ్చింది. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా" అని విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు.కాగా విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్ మధ్య చక్కటి అనుబంధం ఉంది. అండర్-19 ప్రపంచకప్‌లో వీరిద్దరూ ఒకేసారి వారి వారి అంతర్జాతీయ జట్ల తరఫున ఆడారు. పోటీపడి మరీ పరుగులు సాధించారు. క్లాస్ ఆటతో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్న వీరిద్దరూ.. ఫ్యాబ్ 4లో ఆస్ట్రేలియా స్టార్ స్టీవ్ స్మిత్, ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్‌తో పాటు చోటు సాధించారు. అయితే వీరిలో అందరికంటే ముందే కేన్ విలియమ్సన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేన్ విలియమ్సన్ తన కెరీర్‌లో 110 టెస్టులాడి 9,515 పరుగులు, 175 వన్డేల్లో 7,256 పరుగులు, 93 టీ20ల్లో 2,575 పరుగులు పరుగులు చేశాడు. 40 టెస్టులు, 91 వన్డేలు, 75 టీ20ల్లో న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# సెమీఫైనల్‌లో సింధుకు ఓటమి

## యమగుచి చేతిలో పరాజయం

## టోర్నమెంట్ నుంచి నిష్క్రమణ

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆస్ట్రేలియా ఓపెన్ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయింది. శనివారం జరిగిన సెమీస్‌లో జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచిని ఢీకొట్టిన సింధు 22-20, 21-12 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. దీంతో 2026లో తొలి టైటిల్ కోసం సింధు ఎదురుచూపులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో తొలి సెట్ హోరాహోరీగానే సాగింది. యమగుచికి సింధు అద్భుతంగా బదులిచ్చింది. బ్రేక్ టైమ్ దాకా సింధునే ఆధిక్యంలో ఉంది. అయితే విరామం తర్వాత యమగుచి పుంజుకుంది. వరుసగా ఆరు పాయింట్లు గెలుచుకుని మ్యాచ్‌పై పట్టు సాధించింది. సింధు కూడా తిరిగి పుంజుకుని మళ్లీ లీడ్‌లోకి వచ్చింది. ఇలా ఈ సెట్ చివరిదాకా ఉత్కంఠభరితంగా సాగింది. ఆఖరికి సింధు 22- 20 తేడాతో మొదటి సెట్‌ను కోల్పోయింది. ఇక రెండో సెట్ దాదాపు వన్‌సైడ్‌గా మారింది. యమగుచి ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. వరుసగా ఏడు పాయింట్లు రాబట్టి 13- 6తో మ్యాచ్‌పై పట్టు నిలుపుకుంది. ఆ తర్వాతా జోరు కొనసాగించిన యమగుచి రెండో సెట్‌ను 12- 21 భారీ తేడాతో నెగ్గి మ్యాచ్‌లో విజయం సాధించింది. వరసగా రెండు



సెట్లలో నెగ్గిన యమగుచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక రేపు జరగనున్న ఫైనల్‌లో యమగుచి, థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పావి చోచువాంగ్‌తో తలపడనుంది.కాగా, ఈ ఏడాది సింధు ఇప్పటిదాకా ఒక్క టైటిల్ కూడా నెగ్గలేదు. ఆమె ఈ టోర్నీకి ముందు సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేసియా ఓపెన్ సూపర్ టోర్నీల్లో క్వార్టర్ ఫైనల్ దాకా వెళ్లింది. కానీ క్వార్టర్స్‌లో ఓడిపోయింది. ఇక మలేసియా ఓపెన్ 500లోనూ సెమీఫైనల్ దాకా చేరుకుంది. సెమీస్‌లో చైనాకు చెందిన వాంగ్ జియితో 21-16, 21-15 తేడాతో సింధు ఓడింది. ఓవరాల్‌గా ఈ ఏడాది సింధుకు మలేసియా, ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలు అత్యుత్తమ ప్రదర్శనలుగా చెప్పవచ్చు! రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన సింధు 2024లో లఖ్‌నవూలో జరిగిన సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్‌లో దీటైన సర్క్యూట్‌లో చివరిసారిగా టైటిల్ గెలుచుకుంది. మరోవైపు ఇదే టోర్నమెంట్‌లో మరో యువ భారత క్రీడాకారిణి తన్వి శర్మ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లోనే నిష్క్రమించింది. ఆమెను కూడా యమగుచినే ఓడించింది. అంతేకాకుండా, పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్లు కిరణ్ జార్జ్, తరుణ్ మనేపల్లి అనూహ్య ఓటములను చవిచూశారు. ఇక మహిళల సింగిల్స్‌లో సింధు, తన్వి శర్మ కూడా ఇంటి బాట పట్టడంతో భారత అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు సింధు రౌండ్ 32లో కాస్టిలోను మట్టికరిపించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు 21-13, 21- 11 వరుస సెట్లలో నెగ్గింది. ఆ తర్వత రౌండ్ 16లో భారత ప్లేయర్ బరువాను ఢీ కొట్టింది. ఈ పోరులో ఆమె 22-20, 21-12 తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అక్కడ ఎస్ షెన్‌ను ఢీ కొట్టిన సింధు పూర్తిగా ఆధిపత్యం చలాయించింది. ఏకంగా 21- 6, 21- 9 భారీ తేడాతో గెలుపొంది సెమీస్‌కు దూసుకొచ్చింది. తాజాగా సెమీస్‌లో యమగుచితో ఓడిపోవడంతో ఈ టోర్నీలో సింధు జర్నీ ముగిసింది.

# జీ5లో ఫిఫా వరల్డ్ కప్..




ఫిఫా వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి కొన్ని రోజుల ముందే ఇండియాలోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఒక బిగ్ గుడ్ న్యూస్ అందింది. ఇండియాకు చెందిన ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లు ఫిఫా సంస్థతో రేట్ల విషయంలో చర్చల లూప్‌లో ఇరుక్కుపోయిన వేళ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. తన సరికొత్త స్పోర్ట్స్ ఛానెల్ 'యునైట్8'), డిజిటల్ ప్లాట్‌ఫామ్ జీ5 ల ద్వారా ఈ మెగా టోర్నీని ఇండియాలో టెలికాస్ట్ చేయనుంది. ఈ బిగ్ డెసిషన్ వెనుక ఉన్న లాంగ్ టర్మ్ విజన్ గురించి యునైట్8 స్పోర్ట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ భవేష్ జనవ్లేకర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఫిఫా వరల్డ్ కప్ రైట్స్ కోసం ఇతర పెద్ద నెట్‌వర్క్‌లు వెనకడుగు వేసినా జీ గ్రూప్ ఎందుకు ముందుకు వచ్చిందనే దానికి భవేష్ క్లారిటీ ఇచ్చారు. స్పోర్ట్స్ అనేది తమకు షార్ట్ టర్మ్ గేమ్ కాదని, మార్కెట్ శబ్దాలను పట్టించుకోకుండా లాంగ్ టర్మ్ స్ట్రాటజిక్ నమ్మకంతోనే ఈ డెసిషన్ తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఫిఫా వరల్డ్ కప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదని, గ్లోబల్ స్పోర్ట్స్ ఇండస్ట్రీలో ఒక స్ట్రాంగ్ ఫౌండేషన్ క్రియేట్ చేయడానికి ఇది హెల్ప్ అవుతుందని చెప్పారు. ఇండియాలో యంగ్ అండ్ డిజిటల్ వ్యూయర్స్ ఇంట్రెస్ట్స్ మారుతున్నాయని, అందువల్ల మల్టీలింగ్వల్ కవరేజ్, రీజనల్ లాంగ్వేజెస్ సపోర్ట్‌తో ఈ మ్యాచ్‌లను అందరికీ అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. ఇండియాలో కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్‌బాల్, కబడ్డీ లాంటి ఆటలకు కూడా విపరీతమైన క్రేజ్ పెరుగుతోందని భవేష్ అన్నారు. వెస్ట్ బెంగాల్, కేరళ, గోవా, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో ఫుట్‌బాల్‌కు ఒక కల్చరల్ కనెక్ట్ ఉందని గుర్తు చేశారు. ఆల్రెడీ జీ5 ద్వారా కలకత్తా ఫుట్‌బాల్ లీగ్, బెంగాల్ సూపర్ లీగ్ లను ప్రసారం చేసి సక్సెస్ అయ్యామని చెప్పారు. ఐఎల్‌టి20, యూపీ కబడ్డీ లీగ్ లాంటి ప్రాపర్టీస్ ద్వారా ఇండియా అంతటా అన్ని ప్రాంతాల ఆడియన్స్‌కు రీచ్ అవ్వడమే తమ టార్గెట్ అని వెల్లడించారు.

ఆదివారం, జూన్ 14, 2026
పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 'మెగా158' సెట్స్‌లో సందడి..

## నటి నివేదా పేతురాజ్ కోసం కేక్ కటింగ్





మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రు158. ఈ సినిమా సెట్స్‌లో నటి నివేదా పేతురాజ్‌కు చిత్ర యూనిట్ ఒక స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చింది. నివేదా సినీ రంగంలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కోసం ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలిపింది. ఈ వేడుకకు సంబంధించిన వీడియోను నివేదా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. అందులో ఆమె సహనటి అనస్వర రాజన్‌తో పాటు ఇతర చిత్ర బృంద సభ్యులకు కేక్ తినిపిస్తూ కనిపించారు.

'ఒరు నాల్ కూతు' అనే తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా పేతురాజ్, దశాబ్ద కాలంగా తన కెరీర్‌లో విజయవంతంగా కొనసాగుతున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని 'మెగా158' టీం ఆమెను గౌరవించడం విశేషం. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్టు దర్శకుడు బాబీ కొల్లి తెలిపారు.

'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చవీవస్త్రు158పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో యువ నటి అనస్వర రాజన్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను ఇటీవలే విడుదల చేసిన సంగతి తెలిసిందే.



ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలకు పనిచేసిన విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కొల్ల అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.




# ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.



# వందే భారత్‌లో ప్రయాణం..

## ఎమోషనల్ అయిన సోనూ సూద్

ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు.ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు.ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పొడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు.

# హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్





సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

## ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




# హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

## సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టిచింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com